



ప్రతి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

శుక్రవారం 14 నవంబర్ 2025 - పేజీలు 9


ప్రత్యామ్నాయం ఉంటేనే ప్లాస్టిక్ వినియోగం తగ్గే అవకాశం
ప్రజా చైతన్యంతోనే ప్లాస్టిక్ నిర్మూలన
ప్రణాళిక బద్ధంగా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి

# ప్లాస్టిక్‌కు.. ప్రత్యామ్నాయం ఏది..?

**ప్రజా చైతన్యంతోనే ..**

"ముని్సిపాలిటీలలో ప్రచారం , కేసులు, ఫైన్లు ఊపందుకున్నా... గ్రామీణ ప్రాంతాలలో వాటి ప్రభావం ఎక్కడా మచ్చుకైనా కనిపించడంలేదు. గ్రామాల్లో పాలిథిన్ చెత్త కుప్పలు కుప్పలుగా పేరుకుపోతోంది. పాలిథిన్ కవర్ల, వస్తువుల వాడకాన్ని పూర్తిస్థాయిలో నిషేదించడానికి గ్రామాల్లో ప్రజలతో అవగాహనా సదస్సులు నిర్వహించాల్సి ఉంది. ముఖ్యంగా నిరక్ష్యరాస్యులకు వీటివల్ల కలిగే అనర్ధాలను వివరించాలి. ప్రజల భాగస్వామ్యం , చైతన్యంతోనే ప్లాస్టిక్ నిర్మూలన సాధ్యమవుతుంది."

**సత్తెనపల్లి, మేజర్ న్యూస్:** ప్లాస్టిక్ వ్యర్ధాలు, అనర్ధాలపై ఎన్నో ఏళ్లుగా విస్తృత ప్రచారం జరుగుతూనే ఉంది.రెండు దశాబ్దాలుగా ప్లాస్టిక్ వినియోగం పెరిగి అనేక అనర్ధాలకు దారి తీసింది. 2022 జూలై 21 నుంచి కేంద్ర ప్రభుత్వం ప్లాస్టిక్ ను నిషేధించింది. ప్లాస్టిక్ నిర్మూలనకు అనేక మార్గదర్శకాలను రూపొందించింది.ప్రభుత్వాలు అనేక చర్యలు తీసుకుంటున్నా,ఎందుకు ప్లాస్టిక్ నిషేధం అమలు కావడం లేదు. ? అధికారులు నిషేధం అమలుకు ఎందుకు కఠినంగా వ్యవహరించడం లేదు? ప్లాస్టిక్ వినియోగానికి ప్రత్యామ్నాయం లేకుండా నిర్మూలన సాధ్యమేనా?.


### ప్లాస్టిక్ ను భర్తీ చేయగలిగే ప్రత్యామ్నాయాలు

బహిరంగ విఫణి లో విస్తృతంగా వాడుకలోనున్న వస్తువులను నిషేధించినప్పుడు వాటి స్థానాన్ని భర్తీ చేసే ప్రత్యామ్నాయం అందుబాటులో ఉంటేనే నిర్మూలన సాధ్యమవుతుంది. ప్లాస్టిక్ ను

5 లో

### అధికారులు కఠినంగా వ్యవహరించాలి

పట్టణాల్లో, గ్రామాల్లో ప్రధాన రహదారులపై ఉన్న కిరాణా, హెూల్‌సేల్ దుకాణాల్లో విరివిగా పాలిథిన్ కవర్ల అమ్మకాలపై అధికారులు కఠినంగా వ్యవహరించాలి. ఉత్పత్తిని నిలిపివేయాలి.గోడౌన్లను తనిఖీ చేయాలి. భారీగా అపరాధ రుసుమును విధించాలి. అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొనే సభలు,సమావేశాలు, వేడుకలలో ప్లాస్టిక్ నిషేధాన్ని ఖచ్చితంగా అమలు చేయాలి.



# వార్డుల అభివృద్ధికి కృషి

ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో పని చేయాలి
శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ

**సత్తెనపల్లి, మేజర్ న్యూస్:** మునిసిపాలిటీలోని వార్డుల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయ పరిచేయాలని శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ ఆదేశించారు .గురువారం పట్టణం 6వ వార్డు నందు ముఖ్య నాయకులతో సచివాలయ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులోని ప్రజలు తీసుకువచ్చిన గృహ పెన్షన్ , సమస్యల అర్జీలను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీఇచ్చారు.వార్డులో ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలన్నారు. కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను నాయకులు ప్రతి ఇంటికి

5 లో



## వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడిటేషన్‌కు

# దరఖాస్తుల ఆహ్వానం

2026-2027 సంవత్సరాలకు అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియ షురూ..
సమాచార, పౌర సంబంధాల శాఖ సంచాలకులు కేఎస్ విశ్వనాథన్

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** రాష్ట్ర, జిల్లా స్థాయిలలో పనిచేస్తున్న పాత్రికేయులకు రెండు సంవత్సరాల (2026, 2027) కాలపరిమితికి సమాచార, పౌర సంబంధాల శాఖ జారీ చేసే నూతన అక్రిడిటేషన్ లకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు సంచాలకులు కె.ఎస్. విశ్వనాథన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2026-27 రెండు సంవత్సరాలకు జారీ చేసే అక్రిడిటేషన్స్ కు నిబంధనల మేరకు అర్హత కలిగిన పాత్రికేయుల దరఖాస్తులు ఆన్ లైన్ ద్వారా స్వీకరిస్తారన్నారు. గతంలో జారీ చేసిన అక్రిడిటేషన్ కార్డుల గడువు ఈ ఏడాది

మిగతా 5 లో..



5 లో..

## ఘనంగా టీడీపీ కమిటీల

# ప్రమాణ స్వీకారమహెూత్సవం

## ఆత్మకూరు కోకోకోలా కంపెనీ ఎదుట

# కార్మికుల నిరసన

5 లో..

-క్యాంటీన్‌లో నాసిరకం భోజనం పై ఆగ్రహం



# బి.ఆర్.అంబేద్కర్ భవన్ నిర్మాణాన్ని పూర్తి చేయాలంటూ ఆమరణ దీక్ష



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత జయంతి ఏప్రిల్ 14 నాటికి అంబేద్కర్ భవన్, జాషువా భవన్ ల నిర్మాణాన్ని పూర్తి చేస్తామని గుంటూరు జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా హామీనిచ్చారు. మంగళవారం ఉదయం స్థానిక లాడ్జి సెంటర్ లోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద ఏసీ కాలేజీ ఎదురుగా ఉన్న అంబేద్కర్ భవన్, డిగ్రీ కళాశాల ప్రాంతీయ విద్యా సంచాలకుల కార్యాలయ ప్రాంగణంలో అసంపూర్తిగా నిలిచిపోయిన జాషువా భవన్ ల నిర్మాణ పనులను తక్షణం ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాషువా పూలే పెరియార్ లిటరేచర్ ఫౌండేషన్ అధ్యక్షుడు, ఉపాధ్యక్షురాలు బి.విల్సన్ డాక్టర్ సుధా మూకిరిలు ఆమరణ నిరాహార దీక్షకు కూర్చున్నారు. ఈ దీక్షను శాసనమండలి మాజీ సభ్యులు కె. ఎస్.లక్ష్మణరావు ఇద్దరికీ పూల మాలలు వేసి ఆరంభింపచేశారు. ఇందుకు స్పందించిన జిల్లా కలెక్టర్ జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ చెన్నయ్య, గుంటూరు రెవెన్యూ డివిజన్ అధికారి, గుంటూరు పశ్చిమ మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లును ఆమరణ నిరాహార దీక్ష వద్దకు పంపించి సి ఎస్ ఆర్ నిధుల నుండి ఏప్రిల్ 14 నాటికి అంబేద్కర్ భవన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉంచుతామని అధికారుల ద్వారా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న వారికి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరుల సమక్షంలో హామీనివ్వడంతో పాటు పండ్ల రసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. దీక్షకు మద్దతు ఇచ్చిన వారిలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు అన్నవరపు కిషోర్, వి సి కె పార్టీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు కైలా జయసుధ, మాల మహానాడు ఆర్గనైజింగ్ సెక్రటరీబత్తుల అనిల్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, మద్దు ప్రేమ జ్యోతి బాబు, డిబిఎఫ్ జాతీయ అధ్యక్షులు కొరివి వినయ కుమార్, తిప్పాబత్తిన గోవిందు, ఆల్ ఇండియా అంబేద్కర్ మిషన్ జిల్లా అధ్యక్షుడు మధిర శేషయ్యులు, దళిత బహుజన ప్రజాసంఘాల నాయకులు పెద్ద ఎత్తున ఉన్నారు.

# నగరంలో పార్కుల సుందరీకరణ వేగవంతం చేయాలి

**-ఏపీ అర్బన్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పోరేషన్ ఎండీ ఎంకేవీ శ్రీనివాసులు**

**మంగళగిరి, మేజర్ న్యూస్:** మంగళగిరి -తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో పార్కుల సుందరీకరణ వేగవంతం చేయాలని ఏపీ అర్బన్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పోరేషన్ ఎండీ ఎంకేవీ శ్రీనివాసులు సూచించారు. గురువారం ఆయన నగరపాలక సంస్థ కమిషనర్ అలీం బాషా తో కలిసి కార్పొరేషన్ పరిధిలోని కాజలో నిర్మాణం జరుగుతున్న వాకింగ్ ట్రాక్ ను, ఇప్పటం చెరువు అభివృద్ధి పనులను, నగరంలోని కొండపనేని పార్కులో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏపీ అర్బన్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పోరేషన్ ఎండీ ఎంకేవీ శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో మంగళగిరి - తాడేపల్లి నగరపాలక సంస్థ అభివృద్ధి దిశగా పయనిస్తుందన్నారు. నేపథ్యంలో నగరంలోని పార్కులను త్వరితగతిన పూర్తి చేసి బ్యూటిఫికేషన్ పై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.



ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి రామారావు, నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.


## రచ్చబండ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో విన్నకోట శ్రీనివాసరావుకు ఘన సన్మానం

**మంగళగిరి, మేజర్ న్యూస్:** కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన తెలుగుదేశం పార్టీ మంగళగిరి నియోజకవర్గ నాయకులు విన్నకోట శ్రీనివాసరావును మంగళగిరి నగరంలో రచ్చబండ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో గురువారం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు దేవతి భగవన్నారాయణ మాట్లాడుతూ విన్నకోట శ్రీనివాసరావు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులు కావడం ఎంతో హర్షించదగ్గ విషయమని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని పదవులను అధిరోహించాలని, చేపట్టిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. కాపు కార్పొరేషన్ డైరెక్టర్ విన్నకోట శ్రీనివాసరావు మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి కాపు కార్పొరేషన్ డైరెక్టర్ బాధ్యతలను తనకు కేటాయించిన మంత్రి, నియోజకవర్గ శాసనసభ్యులు నారా లోకేష్ కు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ రాష్ట్ర నాయకులు చీదెళ్ల వాసు, రచ్చబండ ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులు పేర్ల కృష్ణ, మాజేటి బాలాజీ, పసుమర్తి మురళీకృష్ణ, బొడ్డు కోటేశ్వరరావు, పూర్ణచంద్రమౌళి, గార్లపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ ఎస్ఆర్ఎం వర్సిటీలో 'బ్రెయిన్' లేబొరేటరీ

**-నేడు ఐసీఎంఆర్ డైరెక్టర్ చే ప్రారంభం**

**మంగళగిరి, మేజర్ న్యూస్:** అమరావతి లోని ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ప్రతిష్టాత్మక బయో మెడికల్ రీసెర్చ్ అండ్ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (బ్రెయిన్) నెట్ వర్క్ లేబొరేటరీని ఏర్పాటు చేశారు. రూ.1.50 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన ఈ ల్యాబ్ ను ఈ నెల 14న ఐసీఎంఆర్-నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎపిడెమియాలజీ (చెన్నై) డైరెక్టర్ ప్రొఫెసర్ మనోజ్ ముర్వేకర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించనున్నారు. కాగా ఐసీఎంఆర్ సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ గణేష్ కుమార్ గౌరవ అతిథిగా హాజరు కానున్నారు. యూనివర్సిటీలోని జెసీ బోస్ బ్లాక్ లో ఏర్పాటు చేసిన ఈ బ్రెయిన్ ల్యాబ్ లో మూడు యూనిట్లు ఉన్నాయి. మొదటిది బయోమెకానిక్స్ యూనిట్ కాగా, రెండు, మూడు యూనిట్లు గా బయో సిగ్నల్స్, కంప్యూటింగ్ యూనిట్లను ఏర్పాటు చేశారు. బయోమెకానిక్స్ యూనిట్ ను గెయిట్ ల్యాబ్ గానూ పిలుస్తున్నారు. దేశవ్యాప్తంగా గెయిట్ ల్యాబ్ కు విశేషమైన ప్రాధాన్యత ఉంది. పార్కిన్సన్ వ్యాధి, ఆర్థో ఆర్థరైటిస్, కార్డియో వాస్క్యులర్, బ్రెయిన్ స్ట్రోక్ నంటి కీలక రోగాలతో, సమస్యలతో బాధపడే రోగులకు ఇక్కడ ఆయా వ్యాధి లక్షణాలను గుర్తించడం జరుగుతుంది. అంతేకాకుండా క్రీడాకారుల శరీరంలో కనిపించే మార్పులు, కండరాల కదలికలు, మెదడులో వచ్చే తరంగాలు వంటి కీలక లక్షణాలను కూడా ముందుగానే గుర్తించడం జరుగుతుంది. ఇందుకోసం ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ టెక్నాలజీని ఉపయోగిస్తారు. ఈ విధంగా లక్షణాలను గుర్తించిన తరువాత వాటికి ఆడ్వా న్స్ టెక్నాలజీని జోడించి నూతన పరిశోధనలు చేయనున్నారు. ఇందుకోసం మంగళగిరి ఎయిమ్స్, సిబార్ డెంటల్ కాలేజీ, ఐజీ కార్ (కల్పాకం)లతో ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఒప్పందం చేసుకుంది. అంతేకాకుండా ఈ బయోమెకానిక్స్ ల్యాబ్ పరీక్షలు, విశ్లేషణల ద్వారా వ్యక్తులు భద్రతకు అవసరమైన జాగ్రత్తలు కూడా తీసుకునే ఏర్పాటు ఉందని బ్రెయిన్ ల్యాబ్ కోఆర్డినేటర్ డాక్టర్ కేపీ సునీత పేర్కొన్నారు. రెండో యూనిట్గా పేర్కొంటున్న బయోసిగ్నల్స్ యూనిట్ లో ఈ సీ జీ, ఈఈజీ, పీసీజీ వంచి మెడికల్ పరీక్షలను ఏర్పాటు చేశారు. ఇక్కడ బ్రెయిన్ లో వచ్చే మార్పులు, కండరాల పనితీరు, గుండె సంబంధ కదలికలు, రక్తం సరఫరా, స్కిన్ టెంపరేచర్ను గుర్తించడం వంటి కీలక పరీక్షలు అందుబాబులోకి రానున్నాయి. ఇకపోతే మూడేది కంప్యూటింగ్ యూనిట్-ఇక్కడ కీలకమైన ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ టెక్నాలజీని ఉపయోగించి ఫలితాలను నమోదు చేసుకునే సౌలభ్యం ఉంది. ఈ తరహా లేబొరేటరీని రాష్ట్రంలో ఏర్పాటు వేసిన మొట్టమొదటి యూనివర్సిటీ ఎస్ఆర్ఎం కావడం విశేషం. గురు వారం సాయంత్రం యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ ఆచార్య సతీష్ కుమార్ లేబొరేటరీ ఏర్పాటు పనులను పరిశీలించారు. కోఆర్డినేటర్ డాక్టర్ సునీతకు పలు సూచనలు చేశారు.



# మంగళగిరి రూరల్ సీఐగా బ్రహ్మం బాధ్యతల స్వీకరణ

**మంగళగిరి,మేజర్ న్యూస్:** మంగళగిరి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్గా ఏవీ బ్రహ్మం గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో మంగళగిరి రూరల్ సీఐగా బాధ్యతలు నిర్వర్తించిన శ్రీనివాసరావు ఇటీవల విఆర్ కు బదిలీ కావడంతో ఆయన స్థానంలో బ్రహ్మం మంగళగిరి రూరల్ సీఐగా బదిలీపై వచ్చారు. గతంలో రేపల్లె, బాపట్ల, క్రోసూరు, నరసరావుపేట వన్‌టౌన్, నరసరావుపేట రూరల్ పోలీస్‌స్టేషన్లలో ఎస్సైగా విధులు నిర్వర్తించిన బ్రహ్మం సీఐగా పదోన్నతి పొంది అమరావతి పోలీస్‌స్టేషన్, రాష్ట్ర ఇంటెలిజెన్స్ విభాగంలో తన వంతు సేవలందించారు. మంగళగిరి రూరల్ సిఐ గా బాధ్యతలు స్వీకరించిన బ్రహ్మం మాట్లాడుతూ బేసిక్ పోలీసింగ్‌కు ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు సత్వర న్యాయం అందించడమే తన లక్ష్యమన్నారు. మంగళగిరి రూరల్ మండలం, దుగ్గిరాల మండల పరిధిలో బాధితులకు త్వరితగతిన న్యాయం చేయడానికి కృషి చేస్తానని. ముఖ్యంగా మహిళల భద్రతకు అత్యధిక ప్రాధాన్యతనివ్వడం జరుగుతుందన్నారు. ఇక రూరల్ సర్కిల్ పరిధిలో రోడ్డు ప్రమాదాలు జరిగే ఆయా ప్రదేశాలను పరిశీలించి తగిన చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. గంజాయి, బహిరంగ మద్యపాన సేవనం తో పాటు చట్టవిరుద్ధ కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు ఆయన తెలిపారు.



# రూ.25 లక్షలతో గరికపాడు రక్షిత మంచినీటి పథకానికి ప్రతిపాదనలు

**తాడికొండ మేజర్ న్యూస్:** తాడికొండ మండలం గరికపాడు గ్రామములో రక్షిత మంచినీటి పథకం పునరుద్దరణ పనులురూ.25 లక్షల జల్ జీవన్ మిషన్ గ్రాంట్ కింద మంజూరుకు ప్రతిపాదనలు సమర్పించామని గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజనీర్ కె.కళ్యాణ చక్రవర్తి తెలిపారు. గరికపాడు గ్రామంలో ఎస్.ఎస్ ట్యాంక్ పక్కన 40 వేల లీటర్ల సామర్థ్యం గల ఓవర్ హెడ్ ట్యాంక్ (ఓ హెచ్ ఎస్ ఆర్ )తో ఒక నీటి పథకం ఉందన్నారు. గ్రామంలో ప్రస్తుతం ఉన్న 6 చేతి పంపులు పనిచేస్తున్నాయన్నారు. గ్రామములో రక్షిత మంచినీటి పథకాన్ని 2010లో ఎస్.ఎస్ ట్యాంక్ ఆధారముగా నిర్మించడం జరిగిందని, దీనిని బండారుపల్లి మేజర్ (ఎన్ ఎస్ కెనాల్) కాలువ ద్వారా నింపడం జరుగుతుందన్నారు. ఎస్.ఎస్ ట్యాంక్ నింపేటప్పుడు గ్రామం చివరలో మురుగు నీటితో కలుషితమవుతోందని, గ్రామం చివర ఉన్న మురుగు నీటిని దిగువన ఉన్న వాగుకు బైపాస్ ఛానల్ ఉపయోగించి మళ్లించాలని చర్యలు చేపట్టామని తెలిపారు. ప్రస్తుతం ఉన్న 0.50 ఎం.ఎల్.డి మైక్రో ఫిల్టర్ పనిచేయడం లేదని చెప్పారు. గ్రామములో ఉన్న బావులు, చేతి పంపుల నుండి నీటిని తీసుకుంటున్నారని తెలిపారు. జల జీవన్ మిషన్ కింద కుళాయి కనెక్షన్లు అందించడానికి ఇంజనీర్-ఇన్-చీఫ్ కు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. ప్రభుత్వం నుండి ఆదేశాలు వచ్చిన వెంటనే, రక్షిత మంచినీటి పథకం పునరుద్ధరణ పనిని చేపడతామని చెప్పారు.



# ఎస్ఐఆర్‌ను మూడు రోజుల్లో పూజ చేయండి

**కమిషనర్ పులి శ్రీనివాసులు**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) 2025లో భాగంగా ఓటర్ల మ్యాపింగ్ 3 రోజుల్లో పూర్తి చేయాలని గుంటూరు తూర్పు 95 నియోజకవర్గ ఈఆర్ఓ, నగర కమిషనర్ పులి శ్రీనివాసులు బిఎల్ఓలు, సూపర్వైజర్లను ఆదేశించారు. గురువారం కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎస్ఐఆర్ పై గుంటూరు పశ్చిమ (94), తూర్పు (95) నియోజకవర్గాల బిఎల్ఓలకు స్థానిక శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 2002 అనంతరం ప్రస్తుతం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) జరుగుతుందన్నారు. బిఎల్ఓలు 2002 ఓటర్ జాబితాలోని ఓటర్లలో ప్రస్తుతం ఉన్న ఓటర్లతో, ప్రోజన్సీ(సంతతి) మ్యాపింగ్ కి అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రతి బిఎల్ఓ తమకు కేటాయించిన ప్రాంతాల్లో మ్యాపింగ్ ని వేగంగా చేయాలన్నారు. మ్యాపింగ్ ఖచితత్వంగా, జాప్యం లేకుండా జరిగేలా సూపర్వైజరీ అధికారులు క్షేత్ర స్థాయిలో ఉండి పర్యవేక్షణ చేయాలన్నారు. మ్యాపింగ్ పట్ల ఎన్నికల సంఘం అధిక ప్రాధ్యానతగా ఉన్నందున బిఎల్ఓలకు సెలవులు మంజూరు చేయవద్దని, ఎక్కడైనా బూత్ లకు బిఎల్ఓలు లేకుంటే గురువారం సాయంత్రానికి సమీపంలోని వారికి ఇంచార్జి విధులు కేటాయిస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని ఎలక్షన్ సెల్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో గుంటూరు పశ్చిమ (94) నియోజకవర్గ ఈఆర్ఓ, నగర అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, ఏఈఆర్ఓలు బి..శ్రీనివాసరావు, రాంబాబు, సూరజ్ కుమార్, డిప్యూటీ తహసీల్దార్ నాగ మల్లేశ్వరరావు, బిఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

# బాలికల మహిళా సంరక్షణ అవగాహన సదస్సు



**గుంటూరు, విద్య మేజర్ న్యూస్:** సమాజంలో ప్రతి బాలిక నైతిక విలువలతో చదువుకుంటూ రక్షణ చట్టాల పైన అవగాహన కలిగి ఉండాలని గుంటూరు దిశపోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.నారాయణ అన్నారు. క్రిస్టియన్ ఉమెన్స్ కళాశాల లో ఏర్పాటు చేసిన మహిళా చట్టాలు అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ ప్రశాంతి అధ్యక్షత వహించారు. కళాశాల కరస్పాండెంట్ ఎం సత్యవాణి మాట్లాడుతూ నేటి యువత ఆకర్షణకు లోను కాకుండా తల్లిదండ్రులు ఏ ఉద్దేశంతో కళాశాలకు పంపించారో ఆ ప్రకారంగా చదువుకుని తల్లిదండ్రులకు కళాశాలకు పేరు తేవాలని ఆమె అన్నారు. సిఐ నారాయణ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ సైబర్ నేర గాళ్ళు ఫోన్ ద్వారా డబ్బులు ఎలా దొంగి లిస్తారో విద్యార్థులకు వివరిస్తూ ఇదే విషయాన్ని తమ తలి దండ్రులకు కూడా తెలియజేయాలని చెప్పారు.అనంతరం ఏ.ఎ.స్.ఐ.బేబి రాణి మాట్లాడుతూ యుక్త వయసులో ఉన్న ఆడపిల్లలుతమ స్వీయ సంరక్షణ చూసుకోవాలని నేటి కాలంలో సమాజంలో జరుగుతున్న ఘోరాలను కళ్ళకు కట్టినట్లుగా వివరించారు. మంచిగా చదువుకుని దేశ భవిష్యత్తుకు పాటుపడాలని ఆమె హితవు పలికారు. కార్డ్స్ డిప్యూటీ డైరెక్టర్ టి అమర్ నాధ్ మాట్లాడుతూ కార్డ్స్ సంస్థ మహిళా అభివృద్ధి కొరకుకళా శాలలు స్థాపించి,విద్యతోపాటు వారి హక్కులు బాధ్యతలగురించి తెలియజేస్తూ కళాశాలలో విద్యను అందిస్తూ మహిళా చైతన్యం కొరకు కృషి చేస్తుందన్నారు. కార్డ్స్ సంస్థ చైర్మన్ డా. ఫ్రాంక్ విశ్వనాధ్ మాట్లాడుతూ విద్యతోనే మహిళలు అభివృద్ధి సాధిస్తారని కార్డ్స్ సంస్థ ఆ లక్ష్యంతోనే పనిచేస్తుందనిఅయన అన్నారు. అనంతరం సి. ఐ. నారాయణను వారి సిబ్బందిని కళాశాల అధ్యాపకులు సత్కరించారు.

# ఆక్రమణకు గురైన చర్చి పురాతన రోడ్డు



**పెదకూరపాడు మేజర్ న్యూస్:** పెదకూరపాడులోని సెంటినరి తెలుగు బాప్టిస్ట్ చర్చికి వెళ్లే పురాతన రోడ్డు ఆక్రమణకు గురై వర్షం వచ్చే సమయంలో వాగు పొంగిపొర్లుతుందని ఎమ్మార్పీఎస్ నేతలు మంగళగిరి టిడిపి జాతీయ కార్యాలయంలో గ్రీవెన్స్ లో వినతిపత్రం అందించారు. అనంతరం జనసేన కార్యాలయంలోని జనవాణి కార్యక్రమంలో కూడా వినతిపత్రం అందించామని జిల్లా ఎంఎస్పి కోశాధికారి కంచర్ల జాన్ బాబు మాదిగ తెలిపారు.ఆక్రమణకు గురైన రోడ్డుపై మరుగుదొడ్లు నిర్మించి జనవాసాలు నివసించే ప్రదేశంలో దుర్వాసన వస్తుందని అన్నారు.ఉన్న రోడ్డు చిన్నది అయిపోయిందని,పురాతన రోడ్డు ఆక్రమణ నుండి తొలగిస్తే తమ చర్చికి వెళ్లేందుకు చివరి వరకు రోడ్డు ఉంటుందని వారన్నారు.కమిటీ సభ్యులు ఎంఆర్పిఎస్ సభ్యులు స్థానిక ప్రజలు కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కంచర్ల సుబ్బారావు రిటైర్డ్ ఆర్మీ, రావెల బెంజిమెన్, కంచర్ల అమర్, తదితరులు పాల్గొన్నారు.

# కొండూరు గ్రామంలో కౌలు రైతు సదస్సు

**దుగ్గిరాల ,మేజర్ న్యూస్** .దుగ్గిరాల మండల పరిధిలోని పెద కొండూరు గ్రామ దళితవాడలో గురువారం కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు సదస్సు నిర్వహించారు .సమావేశానికి కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి మన్నవ నాగమల్లేశ్వరరావు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి కే .అజయ్ పాల్గొన్నారు.సదస్సులో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జెట్టి బాలరాజు ,సిఐటియు నాయకులు మంచికలపూడి భాగ్యరాజు . రైతుసంగం జిల్లా నాయకులు యార్లగడ్డ బ్రహ్మేశ్వర రావు ,భూ పోరాట కమిటీ నాయకురాలు డి .విజయలక్ష్మి ,కె. పుల్లయ్య ,బి. విజయ్ కుమార్, బి .సూర్యప్రకాష్ రావు ,కె .యాకోబు, కే .రాయప్ప ,కె .సంజయ్ కుమార్ ,కె. సతీష్ కుమార్ ,రైతులు, తదితరులు పాల్గొన్నారు.




# కాపు కార్పొరేషన్ డైరెక్టర్ విన్నకోట శ్రీనివాసరావుకు ఘన సన్మానం


-కులం కోసం పాటు పడిన విన్నకోట

-గుర్తింపు ఇచ్చిన మంత్రి నారా లోకేష్ కు ప్రత్యేక అభినందనలు

-కాపు జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు చందు జనార్దన్

**మంగళగిరి, మేజర్ న్యూస్:** ఏపీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గా ఇటీవల నియమితులైన టీడీపీ నాయకులు విన్నకోట శ్రీనివాసరావును మంగళగిరి -తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి ఉండవల్లి లో సీనియర్ తెలుగుదేశం నాయకులు, కాపు నాయకులు తోట సాంబశివరావు నివాసంలో గురువారం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కాపు జేఏసీ అధ్యక్షులు చందు జనార్దన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో చందు జనార్దన్ మాట్లాడుతూ విన్నకోట శ్రీనివాసరావుకు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గా అవకాశం కల్పించిన మంగళగిరి ఎమ్మెల్యే, ఐటి, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాపు ఉద్యమంలో మంగళగిరి నియోజకవర్గంలో ముఖ్యంగా తాడేపల్లి పాత్ర మరువలేదని ఆయన ప్రశంసించారు. కాపు సమస్యలపై అలుపెరగని పోరాటం చేసిన విన్నకోటకు తగిన పదవి లభించిందని అభినందించారు. కాపు కార్పొరేషన్ డైరెక్టర్ విన్నకోట శ్రీనివాసరావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నియోజకవర్గ ఎమ్మెల్యే, ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ లకు రుణపడి ఉంటానని... వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా.. ఈ పదవికి వన్నె తెచ్చే విధంగా నడుచుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం నిర్వహించిన సహచరుడు తోట సాంబశివరావుకు, చందు జనార్ధన్ కు,యువ నాయకులు దాసరి కృష్ణ, జొన్న రాజేష్, ఇతర ప్రముఖులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాపు నాయకులు చందు భవన్ నారాయణ, కాపు జాగృతి గుంటూరు జిల్లా కార్యదర్శి, జనసేన నేత జొన్న రాజేష్, తెలుగుదేశం మండల కార్యదర్శి దాసరి కృష్ణ, ఉండవల్లి గ్రామ అధ్యక్షులు వంగా నరేంద్ర, బసివి రెడ్డి, కేలి వెంకటేశ్వరరావు, జనసేన నాయకులు చవ్వాకుల కోటేష్ బాబు, అంబటి తిరుపతిరావు, వీరిశెట్టి వెంకటేశ్వరరావు నానాజీ, తెలుగుదేశం నాయకులు ఎర్రం శెట్టి రాము, రంగిశెట్టి నరేంద్ర, భాస్కరరావు, శ్రీను, శ్రీనివాసరావు, కుసుమ, రమేష్, రాంబాబు, మోహన్ బాబు, శేషగిరి, కరుణాకర్, రాఘవ తెలుగుదేశం జనసేన బిజెపికి చెందిన నేతలు, కాపు నాయకులు భారీగా పాల్గొన్నారు.





# రూ. 13 లక్షల విలువైన ఎల్వోసీ చెక్కుల అందజేత

**మంగళగిరి, మేజర్ న్యూస్:** అనారోగ్యంతో బాధపడుతున్న మంగళగిరి వీవర్స్ కాలనీ కి చెందిన పొదిలి గీతాంజలి కి రూ. 8లక్షలు, సిందే వెంకటేశ్వరరావు కు రూ. 5 లక్షల విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్(ఎల్వోసీ) లు మంత్రి నారా లోకేష్ చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజురయ్యాయి. గురువారం టీడీపీ నాయకులు ఇరువురు భాధితుల ఇంటికి వెళ్ళిమంజూరు పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పడవల మహేష్, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్,గుత్తికొండ ధనుంజయరావు,నల్లగొర్ల శ్రీరామకృష్ణ,తిరుమల శెట్టి హనుమంతరావువంగర లక్ష్మయ్య,,వంగర హనుమాన్, గోలి సాయి కిరణ్,జొన్నాదుల నాగ మల్లేశ్వరరావు,గోలి బాబురావు తదితరులు పాల్గొన్నారు.



# మిరపలో సస్యరక్షణ పై రైతులకు శిక్షణ

**గురజాల మేజర్ న్యూస్:** గురజాల మండలంలోని గంగవరం పులిపాడు గ్రామాల్లో మిరపలో సమగ్ర పోషక యాజమాన్యం సస్యరక్షణ చర్యలపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు మిరప పంటలో రసం పీల్చు పురుగులైన నల్ల తామర పురుగులైన దోమ నల్లి పేను బంక నివారణకు చర్యలు తీసుకోవాలని హార్టికల్చర్ అధికారి మోహన్ రైతులకు సూచించారు కార్యక్రమంలో పార్టీ కల్చర్ అధికారులు వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టణ మండల టౌన్ కన్వీనర్లుగా ప్రమాణస్వీకారం చేయించిన శాసనసభ్యులు

**గురజాల మేజర్ న్యూస్:** టౌన్ ప్రెసిడెంట్ గా ప్రమాణస్వీకారం చేసిన ఆకుల పిచ్చయ్య గుప్తా మరియు మిగతా బూత్ కన్వీనర్లు మండల వార్డు కన్వీనర్లు వివిధ హెూదాల్లో ఉన్నటువంటి వారిని గౌరవ శాసన సభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ప్రమాణస్వీకారం చేయించారు. కార్యక్రమం లో టీడీపీనాయకులు నేలవెల్లి బోల్లయ్య శ్రీరామ్ మూర్తి మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ అడపా శీను పాల్గొన్నారు.



# హలో మాదిగ చలో ఢిల్లీ విజయవంతం చేయండి

**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయి పై జరిగిన దాడిని ఖండిస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో 17న చలో ఢిల్లీ కార్యక్రమం జరుగుతుందని ఎంఎస్ పి జిల్లా కోశాధికారి కంచర్ల జాన్ బాబు మాదిగ అన్నారు. గురువారం పెదకూరపాడు లో కరపత్రాలు ఆవిష్కరించారు. జాతీయ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పిలుపుమేరకు దళితుల ఆత్మగౌరవ ప్రదర్శన కార్యక్రమం జరుగుతుందని అన్నారు.పెదకూరపాడు మండలం నియోజకవర్గ నుంచి మాదిగ సోదరులు చలో ఢిల్లీ కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కంచర్ల సుబ్బారావు,కంచర్ల అమర్,రావెల బెంజిమెన్, తాళ్లూరు చక్రవర్తి,కంచర్ల పిచ్చయ్య,మాదిగ సోదరులు పాల్గొన్నారు.

# ఒక్క రైతు నష్టపోకుండా చూడడమే అధికారుల బాధ్యత

## పొలాలను పరిశీలనలో జెసి అశుతోష్ శ్రీవాస్తవ



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** మామిళ్ళపల్లి గ్రామములో 2025 సంవత్సరమునకు ఖరీఫ్ పంట సూపర్ వైజరీ చెక్ కింద కేటాయించిన, పంట పొలాలను విజిట్ చేసి ఈ పంట నమోదు సక్రమంగా చేశారా? లేదా? అని గురువారం జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ పరిశీలించడం జరిగింది. పొన్నూరు మండలం మామిళ్ళపల్లిలో పంట పొలాలను జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ గురువారం పరిశీలించారు. పొన్నూరు మండలం మామిళ్ళపల్లి గ్రామాన్ని జాయింట్ కలెక్టర్ సందర్శించారు. వరి పంట కోత దశకు వచ్చినది, కావున రైతులతో ముఖాముఖి మాట్లాడి, గత సంవత్సరం ఏ ధరకు రైతులు అమ్ముకున్నది?, గోతాలు రైస్ మిల్లర్స్ సప్లై చేస్తున్నారా? ట్రాక్టర్లు లేదా లారీలు ధాన్యం తరలించడానికి ఎన్ని వున్నవి, వాటికి జిపిఎస్ పరికరాలు ఏర్పాటు చేస్తున్నారా? రైతు సేవ కేంద్రాలలో తేమశాతం పరీక్ష చేసే మిషన్లు అన్ని క్యాలిబ్రేషన్ చేయించుకొని రెడీగా పెట్టుకున్నారా? మొదలగు విషయాలన్నింటిని స్థానిక వ్యవసాయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. స్థానిక తాహాశీల్దారు, మండల వ్యవసాయ అధికారి ఇద్దరు కలిసి అన్ని గ్రామాలలో పెద్ద ఎత్తున రైతులకు ధాన్యం కొనుగోలు గురించి అవగాహన కల్పించాలని, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకే రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా అమ్ముకొని నష్టపోకుండా ఉండాలని రైతులను కోరారు, గన్నీ బ్యాగ్స్ కూడా మిల్లర్స్ తో మాట్లాడి అన్ని ఆర్ ఎస్ కె లలో అందుబాటులో ఉంచాలని తాహాశీల్దారును ఆదేశించినారు. రైతులని అడిగి గత సంవత్సరం బయట బ్రోకర్లకు బస్తా 1450 తక్కువ ఎందుకు అమ్ముకున్నారు అని అడిగారు రైతులు మాకు గత సంవత్సరం కోత దశలో వచ్చిన అకాల వర్షాలు, తుఫాన్లుకు తేమశాతం 24-30 వరకు ఉండగా, వాటిని ఎండబెట్టుకోవడానికి తగిన సౌకర్యాలు లేవని తెలిపినారు. తేమశాతం 17 వచ్చే వరకు ఎండబెట్టుకోవడానికి మాకు టార్పాలిన్ పట్టాలను సబ్సిడీపై అందించాలని కూడా రైతులను జేసీ కోరారు. అనంతరం పొన్నూరు లో గల ఎంఎల్ ఎస్ పాయింట్ ను ఆకస్మికంగా సందర్శించి అక్కడ ఉన్న స్టాకులను వెయిమెంట్ ప్రకారం ఎలా పంపుతున్నారో అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పొన్నూరు పట్టణంలోని ఏఫ్ పి షాప్ నెంబరు 8 వ షాపును సందర్శించి అక్కడ ప్రజలకు ఏ విధంగా సరుకులు సరఫరా చేస్తున్నారో అని అక్కడకు వచ్చిన ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దారు మహ్మద్ జియావుల్ హక్ , మండల వ్యవసాయ అధికారి ఆర్. వెంకటేశ్వరావు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# రేపే వినుకొండ టీడీపీ కమిటీల ప్రమాణ స్వీకారం



**వినుకొండ మేజర్ న్యూస్::** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆదేశాల మేరకు, వినుకొండ నియోజకవర్గంలో నూతనంగా ఎంపికైన పార్టీ కమిటీల ప్రమాణస్వీకార కార్యక్రమం. నవంబర్ 14వ తేదీ (శుక్రవారం) ఉదయం 9:00 గంటలకు వినుకొండ పట్టణంలోని గంగినేని కళ్యాణ మండపంలో జరగనుంది. ఈ కార్యక్రమానికి ఇన్చార్జి మినిస్టర్ గొట్టిపాటి రవి, వినుకొండ శాసనసభ్యులు, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షుడు కొమ్మలపాటి శ్రీధర్ , ముఖ్య అతిథులుగా హాజరై నూతన కమిటీ సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని పట్టణ, మండల, క్లస్టర్, యూనిట్, విలేజ్, మరియు బూత్ స్థాయి, గ్రామ/వార్డు అధ్యక్షులు, గ్రామ/వార్డు అనుబంధ కమిటీల , మండలా అనుబంధ కమిటీలు , నియోజకవర్గ అనుబంధ కమిటీలు బాధ్యులు ప్రమాణస్వీకారం చేస్తారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా ఈ నూతన కమిటీలను నియమించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. పసుపు చొక్కాలతో తరలిరావాలి: జీవీ ఆంజనేయులు ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు, మరియు అభిమానులు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పసుపు చొక్కా ధరించి హాజరు కావాలని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు.

# రైతాంగ వ్యతిరేక విధానాలపై 26న నిరసన కార్యక్రమం

## రైతు, కార్మిక సంఘాల పిలుపు




**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** నరేంద్ర మోడీ ప్రభుత్వం దొడ్డి దారిలో కొత్త చట్టాలతో దేశ వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసే విధంగా ప్రయత్నం చేస్తున్నారని కార్మిక, రైతు సంఘం నాయకులు ఆరోపించారు. మంగళవారం బ్రాడీపేట లోని పిఎల్ రావు భవన్లో రైతు ,కార్మిక సంఘాల జిల్లా ఐక్య కార్యాచరణ సమావేశం జరిగింది. ఈ సమావేశం సిఐటియు జిల్లా కార్యదర్శి దండా లక్ష్మణ నారాయణ అధ్యక్షతన జరిగింది. కేంద్ర ప్రభుత్వ రైతాంగ వ్యతిరేక విధానాలపై నవంబర్ 26న నిరసన కార్యక్రమం చేపట్టనున్నామని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు నడుము కట్టి ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు. వారు మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసే విధంగా, రైతులు ఆత్మహత్యలకు పాల్పడే విధంగా మూడు వ్యవసాయ నల్ల చట్టాలు తీసుకురావడం జరిగిందని, ఆ చట్టాలను విరమించుకునే వరకు సంవత్సరం పాటు ఢిల్లీలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టిన సంగతి అందరకి తెలిసిన విషయమేనని అన్నారు. నాలుగు లేబర్ కో డ్ ల పేరుతో కార్మిక హక్కులను హరించే విధంగా కొత్త చట్టాలతో కార్మికుల పని దినాలను ఎనిమిది గంటల నుండి 13 గంటల వరకు పెంచారని ధ్వజమెత్తారు. మహిళలు కూడా రాత్రిపూట పని వేళలు ఉండే విధంగా చట్టాలు రూపొందించడం జరిగిందన్నారు. దేశ సంపదను సృష్టించే కార్మికులు, రైతులు శ్రమను దోచుకొని పెద్దపెద్ద పెట్టుబడిదారులకు అనుకూలంగా కేంద్రం బిజెపి ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తుందన్నారు. విదేశాల నుంచి ఎటువంటి పన్నులు లేకుండా భారతదేశానికి దిగుమతి అయ్యేవిధంగా రూపకల్పన చేశారన్నారు. పాడి పరిశ్రమ , మత్స్య పరిశ్రమను ,దేశవాలి పంటలను దెబ్బతీసి, భవిష్యత్తులో ఆహార గింజల కొరత ఏర్పడే విధంగా పరిపాలన కొనసాగిస్తున్నారన్నారు. ఈ దుర్మార్గ పరిపాలనకు దేశములోనే వ్యవసాయ రంగంపై ఆధారపడే ప్రజానీకం అన్ని రంగాల్లో పనిచేసే కార్మికులు, అసంఘటత కార్మికులు వ్యతిరేకంగా మోడీ పీఠాన్ని బద్దలు చేయాలన్నారు. కావున ఈనెల 26వ తేదీన దేశవ్యాప్త పిలుపులో భాగంగా జరగనున్న జిల్లా కేంద్ర నిరసన కార్యక్రమాన్ని రైతులు, కౌలు రైతులు, రైతు కూలీలు, వ్యవసాయ కార్మికులతో పాటు ప్రజానీకం పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కంచుమాటి అజయ్ ,ఏ ఐ టి యు సి జిల్లా అధ్యక్షులు అరుణ్ కుమార్ ,రైతు కూలి సంఘం నాయకులు వేల్పూరి నరసింహారావు, రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు కొల్లి రంగారెడ్డి, పచ్చల శివాజీ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు, ఏఐఎఫ్టియు నాయకులు కూరపాటి రంగారావు ,కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కంజుల విటల్ రెడ్డి,కే. జగన్నాథం ,రైతు కూలీ సంఘం నాయకులు భాస్కరరావు , ఏఐవైఎఫ్ నాయకులు జంగాల చైతన్య తదితరులు పాల్గొన్నారు.



# మోడల్ క్లస్టర్ లెవెల్ ఫెడరేషన్ శిక్షణా కార్యక్రమం

**వినుకొండ మేజర్ న్యూస్:** పల్నాడు జిల్లాలోని వినుకొండ మున్సిపల్ ఆఫీస్ లోని జాషువా కళాప్రాంగణం నందు మూడు రోజుల మోడల్ క్లస్టర్ లెవెల్ ఫెడరేషన్ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీమతి ఝాన్సీరాణి గారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లాలోని తొమ్మిది మండలాల ఏ పి ఎం లు,ఒక సి సి ,అకౌంటెంట్ లు,ఐదు మండలాల మండల సమాఖ్య ప్రతినిధులతో సమావేశం నిర్వహించటం జరిగింది. ముఖ్యంగా ఈ శిక్షణలో సంవత్సరం నకు సంబంధించిన యాన్యువల్ యాక్షన్ ప్లాన్ లు తయారు చేయటం,దీనిలో ఆరోగ్యం - హాస్పిటల్లో కాన్పులు, విద్య,సామాజిక భద్రత అంశాలు,ఆస్తుల సృష్టి,సుస్థిర జీవనోపాధి కార్యక్రమాలు,శక్తి సామర్థ్యాలు పెంపు,ప్రవర్తనలో మార్పు ఇతర అంశాలపై మరియు ప్రభుత్వ పథకాల అమలు గురించి,కుటీర పరిశ్రమల ఏర్పాటు గురించి, ప్రజలు ఆర్థికంగా బలోపేతం చేసేందుకు మనం ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఏ పి డి శ్రీ రాజా ప్రతాప్ గారు,జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు శ్రీమతి రజని గారు,ఐదు మండలాల అధ్యక్షురాళ్ళు, వినుకొండ మండల సమాఖ్య అధ్యక్షురాలు శ్రీమతి పద్మ గారు, సెక్రటరీ శ్రీమతి కమల గారు, ఏ పి ఎం శ్రీ రామాంజనేయులు గారు,మిగిలిన తొమ్మిది మండలాల ఏ పి ఎం లు,సి సి లు,అకౌంటెంట్ లు,సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

# సేంద్రీయ పద్ధతిలో భూసారాన్ని పెంచుకోవాలి

## జిల్లా శిక్షణ కేంద్రం వ్యవసాయ అధికారి యం.అరుణ



**సత్తెనపల్లి , మేజర్ న్యూస్ :** రైతులు సేంద్రియ పద్ధతిలో సాగు చేసి భూసారాన్ని పెంచుకోవాలని జిల్లా శిక్షణ కేంద్రం వ్యవసాయ అధికారి యం. అరుణ తెలిపారు. గురువారం మండలము లోని గుడిపూడి గ్రామంలో పల్నాడు జిల్లా, జిల్లా వనరుల కేంద్రం వారు రైతులకు భూమి ఆరోగ్యం మరియు భూసారం పెంపు పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న అరుణ మాట్లాడుతూ మాట్లాడుతూ సేంద్రీయ పద్ధతిలో భూసారాన్ని పెంపొందించుకోవాల%శీ%టే పచ్చి రొట్ట పైర్లు, పంట అవశేషాలను కాల్చి వెయ్యకుండా కుళ్ళ బెట్టుకోవాలని తెలిపారు. అలాగే జీవన ఎరువులు వాడకం వలన రసాయన ఎరువుల వాడకం 20% తగ్గుతుందని చెలియచేశారు. జీవన ఎరువులైన ఫాస్ఫరస్ సాలుబులైజింగ్ బాక్టీరియా, అజోల్లా, వామ్ జీవన ఎరువులు వాడుకొని రసాయనిక ఎరువుల వాడకం తగ్గించుకోవాలి అని సూచించారు. సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు రవిబాబు మాట్లాడుతూ ప్రత్తి అమ్ముకునే రైతులు మీ గ్రామాలలోని రైతు సేవా కేంద్రం నందు రైతు వివరాలను సీఎం ఏపీపీ నందు నమోదు చేయించుకొని కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా అమ్ముకొని ప్రభుత్వం వారు అందించే కనీస మద్దతు ధర రూ.8110. క్వింటాకు పొందుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి బి సుబ్బారెడ్డి , గుడిపూడి నాయకులు లగడపాటి గజానన , లగడపాటి రామారావు , గద్దె అప్పారావు , రైతులు పాల్గొన్నారు.

# మండల వాణిజ్య విభాగం అధ్యక్షులుగా గార్లపాటి కోటేశ్వరరావు



**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** మంగళగిరి నియోజకవర్గం దుగ్గిరాల మండలం దుగ్గిరాల గ్రామానికి చెందిన గార్లపాటి కోటేశ్వరరావు మండల వాణిజ్య విభాగం అధ్యక్షులుగా ఎంపిక కావడంతో పలువురు అభినందనలు తెలిపారు .మంగళగిరి నియోజకవర్గంలోని టిడిపి కమిటీల ప్రమాణ స్వీకార మహెూత్సవం గురువారం మంగళగిరిలో జరిగిన కమిటీలో. ప్రమాణ స్వీకారం చేయడంతో పలువురు సీనియర్ నాయకులు అభినందనలు తెలిపారు. నూతన కార్యవర్గంలో దుగ్గిరాల గ్రామానికి చెందిన గార్లపాటి కోటేశ్వరరావును మండల వాణిజ్య విభాగం అధ్యక్షులుగా నియమించడంతో మండలంలో టిడిపి పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు . తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి , పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి మరింతగా తీసుకు నీవెళుతూ ప్రజలకు విశ్వసనీయంగా పనిచేస్తానని. నూతనంగా ఎన్నికైన మండల వాణిజ్య విభాగం అధ్యక్షులు గార్లపాటి కోటేశ్వరరావు తెలిపారు . తన మండల కమిటీలో.తమ ఎంపికకు సహకరించిన ప్రతి ఒక్కరికి. ధన్యవాదాలు తెలిపారు..

# మాతృ మరణాల నివారణే ప్రాధాన్యత

## – జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** జిల్లాలో మాతృ మరణాలు సంభవించకుండా గర్భిణీ స్త్రీలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా వైద్య అధికారులు ఆరోగ్య, ఆశా, ఎం.ఎల్.హెచ్.పీలు సమన్వయంతో నిరంతరం విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆదేశించారు. మాతృ మరణాల నివారణే ప్రాధాన్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని స్పష్టం చేశారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి మాతృ మరణాల సమీక్షా కమిటీ సమావేశం జరిగింది. జిల్లాలో 2025 మే నుండి అక్టోబర్ వరకు జరిగిన 8 మాతృ మరణాలకు సంబంధించిన పూర్తి వివరాలు సంబంధిత ప్రాథమిక కేంద్రాల వైద్య అధికారులు, చికిత్స అందించిన వైద్యులు, కమిటీ సభ్యులు, మరణించిన మహిళల కుటుంబ సభ్యులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హైరిస్కు గర్భిణీ స్త్రీలను, డాక్టర్లు, సూపర్వైజర్లు, ఆరోగ్య కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని చెప్పారు. ఆరోగ్య పరీక్షలు, పౌష్టికాహారం ప్రాధాన్యత, రక్తహీనత నివారణపై అవగాహన కల్పించాలన్నారు. రక్త పోటు విషయంలో గర్భవతులను చైతన్యం చెయ్యాలని, ప్రతి హై రిస్క్ ఎ.ఎన్.సీ ని తప్పక ట్రాక్ చేసి సుఖ ప్రసవం అయ్యేవిధంగా చూడాలని సూచించారు. హై రిస్క్ ఎ.ఎన్.సీ ల లిస్ట్ లను జిల్లా స్థాయి ఆసుపత్రులకు కీ షేర్ చెయ్యాలని, ట్రీట్ మెంట్ ప్రోటో కల్స్ అల్ హయ్యర్ సెంటర్స్ పాటించాలన్నారు. చికిత్సకు సంబంధించిన డాక్యుమెంట్లు సక్రమంగా నిర్వహణ, పర్యవేక్షణ చేయాలని, తప్పులు లేకుండా నివేదికలు రాయాలని, ప్రైవేట్ హాస్పిటల్ నిర్వాహకులను ఆదేశించారు. ప్రైవేట్ హాస్పిటల్ లు హై రిస్క్ కేసుల పరిస్థితి ఎప్పటికప్పుడు రోగి సంబంధికులకు వివరించాలన్నారు. మాతృ మరణాల నివారణ మన అందరి బాధ్యత అని, క్షేత్రస్థాయి ఆరోగ్య సిబ్బంది నుంచి జిల్లాస్థాయి వైద్యాధికారులు, అంగన్వాడి వర్కర్లు సమష్టిగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా. విజయలక్ష్మి, డి సి హెచ్ ఎస్, డాక్టర్ రంగారావు, ఐసిడిఎస్ పి.డి ప్రసూన, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ ఏఎస్ శ్రావణ్ బాబు ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ రోహిణి రత్నశ్రీ, డాక్టర్ అన్నపూర్ణ, డాక్టర్ దాసరి శ్రీనివాసులు, కమిటీ సభ్యులు డా. అరుణ, డాక్టర్ రాధికారాయుడు, డాక్టర్ ఉషారాణి, డాక్టర్ బుచ్చిబాబు, డాక్టర్ ప్రియాంక , డాక్టర్ భార్గవ్, శ్రీధర్ రెడ్డి, పట్టణ ఆరోగ్య కేంద్రం మరియు రూరల్ పీ.హెచ్.సీ వైద్యాధికారులు, సిబ్బంది, ఐసిడిఎస్, సి.డి.పి. ఓ,సూపర్వైజర్లు మరియు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# డ్రాయింగ్ పోటీల విజేతలకు బహుమతులు ప్రధానం

## – తిరుమల ఆక్స్ఫర్డ్ స్కూల్ డైరెక్టర్ బొల్లా గిరిబాబు



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** పట్టణంలోని జానపాడు రోడ్డు నందు తిరుమల ఆక్స్ఫర్డ్ స్కూల్ నందు "అక్టోబర్ 14" న బాలల దినోత్సవం సందర్భంగా గురువారం అంగరంగ వైభవంగా ఆటల పోటీలు జరిగాయి. బాలల దినోత్సవం ఒకరోజు ముందుగా తిరుమల ఆక్సిఫోర్డ్ స్కూల్ డైరెక్టర్ బొల్లా గిరిబాబు అధ్యక్షతన స్కూల్ ప్రిన్సిపాల్ పి నరేష్ ప్రోత్సాహంతో "ఫెవిక్రెల్ హాబీ ఐడియాస్" వారు బి. వెంకటేష్, పి. హరిబాబు ఆధ్వర్యంలో డ్రాయింగ్ పోటీలు నిర్వహించడం జరిగింది. బాలల దినోత్సవం సందర్భంగా తిరుమల ఆక్స్ఫర్డ్ స్కూల్ నందు ఆర్ట్ టీచర్ షేక్ ఫర్హా డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ డ్రాయింగ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులు నాగ అనూహ్య, అభిషేక్, సరస్య, అఖిల్, రామిరెడ్డి, రాజశేఖర్, మరియు ఉదయ కీర్తి, విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ ప్రిన్సిపల్ పి నరేష్ చేతుల మీదగా షీల్డ్స్, మెడల్స్ అందజేయడం జరిగింది. స్కూల్ ప్రిన్సిపాల్ నరేష్ మాట్లాడుతూ.. బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా మరింతగా రాణించి భవిష్యత్తులో అత్యున్నత స్థాయిలో ఉండాలని చెప్పి విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. ఈ ప్రోగ్రాం ఇంతటి విజయవంతం కావడానికి కృషి చేసినటువంటి తిరుమల ఆక్స్ఫర్డ్ ఆర్ట్ టీచర్ షేక్ ఫర్హా ను అభినందించారు.

# నవభారత నిర్మాత నెహ్రూ పై విమర్శలు తగవు

## – డా. ఎన్.తులసీ రెడ్డి, రాజ్యసభ మాజీ సభ్యులు




**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** భారత్ సమగ్రాభివృద్ధికి పునాదులు వేసిన నవభారత నిర్మాత పండిట్ జవహర్ లాల్ నెహ్రూ పై విమర్శలు చేయడం తగదని సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచారాలను గౌరవించే ఆర్.ఎస్.ఎస్ లాంటి సంస్థలు సోషల్ మీడియాలో నెహ్రూ వ్యక్తిగత హననానికి పాల్పడటం దురదృష్టకరమని రాజ్యసభ మాజీ సభ్యులు, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ మీడియా కమిటీ చైర్మన్ డాఎ ఎన్. తులసీ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం గుంటూరులోని జనచైతన్య వేదిక హాలులో జనచైతన్య వేదిక ఆంధ్రప్రదేశ్ కమిటీ ఆధ్వర్యంలో దేశ ప్రగతిలో నెహ్రూజీ పాత్ర అనే అంశంపై జరిగిన చర్చా గోష్టిలో ప్రధాన వక్తగా పాల్గొని డాఎ ఎన్. తులసీ రెడ్డి ప్రసంగించారు. నెహ్రూ మిశ్రమ ఆర్థిక వ్యవస్థను ప్రవేశపెట్టి ప్రభుత్వ రంగాన్ని అభివృద్ధి చేసి, పంచవర్ష ప్రణాళికలను అమలు చేసి, అతి పేదరికంలో ఉన్న భారత్ ను ముందుకు నడిపిన మహనీయుడని కొనియాడారు. మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ ప్రసంగిస్తూ సామాజిక మధ్యమాలలో నెహ్రూ గురించి 79 తప్పుడు కథనాలను ప్రచారం చేస్తున్నారని, మహా పురుషులను గౌరవించే సాంప్రదాయమున్న మనదేశంలో తల్లితండ్రులను, మహిళలను అగౌరవ పరచడం అమానవీయమన్నారు. మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్. లక్ష్మణరావు ప్రసంగిస్తూ ఐఐటి, ఐఐఎం, ఇస్రో, ఎయిమ్స్ , సిఎస్ఐఆర్, డిఆర్డిఓ, ఆర్ ఈ సి లాంటి విద్య పరిశోధనా సంస్థలను, నాగార్జున సాగర్, హీరాకుడ్, భాక్రానంగల్ లాంటి బహుళార్థ సాధక నీటి ప్రాజెక్టులను, బిహెచ్ఈఎల్, ఐడిపిఎల్ , సెయిల్, కోల్ ఇండియా లాంటి పారిశ్రామిక సంస్థలను ప్రారంభించి అభివృద్ధికి కారణ భూతుడైనాడన్నారు. సభాధ్యక్షులు జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ జవహర్ లాల్ నెహ్రూ జాతీయ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికై 1929లో సంపూర్ణ స్వాతంత్య్రాన్ని సాధించాలనే తీర్మానాన్ని ఆమోదింప చేశారన్నారు. 1921లో సహాయ నిరాకరణ ఉద్యమం, 1930లో ఉప్పు సత్యాగ్రహం, 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో కీలక పాత్ర పోషించి, 9 సంవత్సరాల జైలు జీవితం అనుభవించినా రన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పూర్వ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్. రంగయ్య ప్రసంగిస్తూ రాజ్యాంగ పరిషత్ నిర్మాణంలోనూ, రాజ్యాంగ రూపకల్పన లోను నెహ్రూ క్రియాశీలక పాత్ర పోషించారన్నారు. రాజ్యాంగ పీఠికను రూపొందించడంలో, ఆదేశిక సూత్రాల రచనలో నెహ్రూది ముఖ్య భూమిక అన్నారు. కేంద్రీయ విశ్వవిద్యాలయ రాజనీతి శాస్త్ర పూర్వ ఆచార్యులు ప్రొఫెసర్ కొండవీటి చిన్నయసూరి, ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ డి.ఎ.ఆర్. సుబ్రహ్మణ్యం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జనచైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. ధనుంజయ రెడ్డి, దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపకులు కొరివి వినయ్ కుమార్, ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ డాఎ ఆలా వెంకటేశ్వర్లు, రేట్ పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఒరుగంటి నారాయణరెడ్డి, వ్యవసాయ శాస్త్రవేత్త ప్రొఫెసర్ ఎన్. వేణుగోపాల్, తెలుగు సాహితీవేత్త డాఎ వి. సింగారావు, సీనియర్ జర్నలిస్ట్ చలపతిరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# చలో ఢిల్లీ ... దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శన ను విజయవంతం చేయండిలి

## – మీసాల బాబు మాదిగలి



**పిడుగురాళ్ల : మేజర్ న్యూస్ :** ఈ నెల 17 న చలో ఢిల్లీ, జంతర్ మంతర్ వద్ద దళితుల ఆత్మగౌరవ ప్రదర్శనను ప్రతి ఒక్క ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు విజయవంతం చేయాలని గురజాల నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మీసాల బాబు మాదిగ మాదిగ ఒక ప్రకటనలో కోరారు... గవాయిపై జరిగిన దాడి భారత రాజ్యాంగం పై దళితులపై జరిగినట్లు భావిస్తున్నామని, సుప్రీంకోర్టు జడ్జి గవాయిపై దాడి ఘటన మీద ఎందుకు కేసు నమోదు చేయడంలో జాప్యం చేస్తున్నారని చెప్పాలని దానికి నిరసనగా దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలతో నిరసన కార్యక్రమం చేపడుతున్నారని అన్నారు, మంద కృష్ణ మాదిగ పిలుపుమేరకు నియోజకవర్గాల వారీగా మండలాల వారీగా గ్రామాల వారీగా మాదిగ సోదరులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# శ్రీనివాసరావు సేవలు అభినందనీయం



**తెనాలి, మేజర్ న్యూస్ :** శానిటరీ ఇన్స్పెక్టర్ గా దాపులూరి శ్రీనివాసరావు సేవలు ఎనలేనివని మున్సిపల్ కమీషనర్ జాగారపు రామ అప్పలనాయుడు పేర్కొన్నారు. శానిటరీ ఇన్స్పెక్టర్ గా తెనాలిలో సుదీర్ఘకాలం పనిచేస్తూ ఇటీవల శ్రీనివాసరావు ఇటీవల మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ థర్డ్ గ్రేడ్ సెక్రటరీ గా పదోన్నతి పొందారు. ఈ నేపథ్యంలో గురువారం శ్రీనివాసరావు అభినందన సభ ఆంధ్ర ప్యారిస్ మున్సిపల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కౌన్సిల్ హాలు లో నిర్వహించారు. శ్రీనివాసరావు సేవలను కమీషనర్ అప్పలనాయుడు, ప్రజారోగ్య శాఖ అధికారి డాక్టర్ మొవ్వ ఏసుబాబు, మేనేజర్ జయకర్ విల్సన్, ఏసీపీ వాణి, పలువురు అధికారులు కొనియాడారు.

# రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం అందించాలి

## – రైతు సంఘం నాయకులు



**తెనాలి, మేజర్ న్యూస్ :** మొంథా తుఫాను ప్రభావంతో నష్టపోయిన పంట పొలాలకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం తెనాలి మండలంలోని తేలప్రోలు, నేలపాడు గ్రామాల్లో నేలకొరిగిన వరి పొలాలను పరిశీలించారు. పంట నష్టపోయిన రైతులతో కలిసి వరి పంట క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. పంట కోల్పోయి నష్టపరిహారం కోసం ఎదురుచూస్తున్న రైతులకు ప్రభుత్వం మొండిచేయి చూపడం బాధాకరమని రైతు సంఘాల నాయకులు కె ప్రభాకర్ రెడ్డి, మాగంటి హరిబాబు పేర్కొన్నారు. పాలు పోసుకుని గింజ గట్టిపడే దశలో వరి చేలు నెలకొరగాయని తెలిపారు. ఎకరానికి రూ. 30 నుంచి 40 వేలు పెట్టుబడిపెట్టారని, తీరా పంట చేతికొచ్చే సమయానికి మొంథా తుఫాను పంట నాశనం చేయడం రైతులు జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. వ్యవసాయ అధికారులతో క్షేత్రస్థాయిలతో సర్వే నిర్వహించి నష్టపోయిన రైతుల వివరాలను సేకరించాలన్నారు. ఎకరానికి రూ. 30 వేల నష్ట పరిహారాన్ని అందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేసి ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివ సాంబిరెడ్డి, రైతులు షేక్ హుస్సేన్, కాకి రమేష్, తోట రత్తయ్య, నేలపాడు సర్పంచ్ సోమవరపు నాగ మల్లేశ్వరరావు మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ కౌలు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాగంటి హరిబాబు మాట్లాడుతూ మొంథా తుఫాను ప్రభావంతో నేలవాలిన పంట పొలాల్లో మొలక విస్తారంగా వచ్చిందని, వరికంకి పాలు పోసుకొని గట్టిపడే క్రమంలో శంకు మొత్తం పోయిందని అన్నారు. ఈ కారణంగా భవిష్యత్తులో తప్పు, తాలు, మొలక, మానుగాయి వస్తుందని, ఈ కారణంగా పంట 50 శాతం దిగుబడిని కోల్పోతుందన్నారు. హెలికాప్టర్లో ఏరియల్ సర్వే చేపట్టి అంతా పచ్చగా ఉందని చెప్పడం శోచనీయమన్నారు. ప్రభుత్వం క్షేత్రస్థాయి పరిశీలన చేసినట్లైతే ఎన్ని హెక్టార్లలో పంట నష్టం జరిగిందో ఓ అంచనా వచ్చేదన్నారు. వరి ఎకరానికి రూ. 25 వేలు పెట్టుబడిపెట్టి, ముందుగా రూ. 30 వేలు చెల్లించిన కౌలు రైతులు పరిస్థితి అగమ్యగోచరంగా ఉందన్నారు. పంట నష్టాన్ని నిర్ధారించాల్సిన అధికారులు హాయిగా ప్రభుత్వ కార్యాలయాల్లో సేదతీరటం వెనుక అంతర్యం ఏమిటన్నారు. ప్రభుత్వ అధికారులతో ఇప్పటికైనా పంట పొలాలలో క్షేత్రస్థాయి పరిశీలన చేయించి నష్టపరిహారం అంచనా వేయించాలని ప్రభుత్వాన్ని కోరారు. వరి ఎకరాకు రూ. 25 వేలు, వాణిజ్య పంటలైన పత్తి పంటకు రూ 25 వేలు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# చిర్రా సుబ్బారెడ్డి మృతి తెదేపా పార్టీకి తీరని లోటు



**పెద్దకూరపాడు మేజర్ న్యూస్ :** పెదకూరపాడు మండలంలోని 75 తాళ్లూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు చిర్ర సుబ్బారెడ్డి అకాల మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటు అని పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అర్తిమల్ల రమేష్ అన్నారు. సుబ్బారెడ్డి భౌతికాయానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గబ్బా బాబురావు,బెల్లంకొండ రాంగోపాల్ రావు,మద్దినేని సత్యం,పాటిబండ్ల యోహాను, 75 తాళ్లూరు గ్రామ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగన్ మోహన్ రెడ్డి దుష్టరాజకీయాలు



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** రాజకీయ భవిష్యత్తు ఉండదనే తీవ్ర భయాందోళనలతో జగన్ మోహన్ రెడ్డి దుష్టరాజకీయాలకు పాల్పడుతున్నారని జిల్లా బిజెపి అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు, బిజెపి రాష్ట్ర మీడియా కో కన్వీనర్, బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ వెలగలేటి గంగాధర్, తాడువాయి రామకృష్ణలు విమర్శించారు. వైస్సార్సీపీ సహజ గుణం అబద్దాలు మాట్లాడడమేనని, రాష్ట్రంలో అలజడి సృష్టించటం, అకృత్యాలు అరాచకాలకు అవినీతి కి మారుపేరుగా నిలిచిందని రాజేంద్రనగర్ లోని బిజెపి రాష్ట్ర మీడియా ప్యానెలిస్ట్ తాడువాయి రామకృష్ణ కార్యాలయంలో గురువారం మీడియా సమావేశంలో పేర్కొన్నారు. గడచినా 5 సం॥ లు కాలం గడిపివేసి రాష్ట్రాన్ని చీకటి మయంలో పడవేయటం చూసి ఆంధ్రప్రదేశ్ ప్రజలు వైసీపీ దుశ్చర్యలకు భయభ్రాంతులై ఎన్డియే కు రికార్డు స్థాయిలో సీట్లను ఇచ్చి వైసీపీ పార్టీకి చరమ గీతం పాడారు. అయిన సిగ్గులేకుండా ఇంకా అనైతికత రాజకీయాలు చేస్తుండడంతో అధికారాన్ని కోల్పోయి అవినీతి కేసులు, అరెస్టులు కొనసాగుతుంటే కేంద్రప్రభుత్వం నరేంద్ర మోడీ 10 లక్షల కోట్ల రూపాయలు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కి ఇవ్వడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వం లో పవన్ కళ్యాణ్, మాధవ్ లు చక్కటి పాలనను అందిస్తూ అభివృద్ధి ని శరవేగంగా ముందుకు తీసుకెళ్తున్నరన్నారు.

## అనధికార నిర్మాణాలను అడ్డుకున్న టౌన్ ప్లానింగ్ అధికారులు



**తెనాలి, మేజర్ న్యూస్ :** అనధికారికంగా నిర్మాణాలపై మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టారు. ముత్యంశెట్టి పాలెం ఆంధ్రరత్న రోడ్డులో ఓ భవన యజమాని అనుమతి లేకుండా ఆరవ ఫ్లోర్ నిర్మాణానికి పనులు ప్రారంభించారు. విషయం తెలుసుకున్న టౌన్ ప్లానింగ్ సిబ్బంది అక్కడకు చేరుకుని స్లాబ్ నిర్మాణానికి ఏర్పాటు చేసిన ఇనుప సువ్వలను తొలగించారు. సాలిపేటలో ఓ భవన యజమాని అనుమతులు లేకుండా మూడవ ఫ్లోర్ వేసేందుకు పనులు చేపట్టారు. అక్కడకు చేరుకున్న టౌన్ ప్లానింగ్ సిబ్బంది వాటిని తొలగించి అక్రమ కట్టడాలు చేపట్టరాదని హెచ్చరించారు.

## బిపిఎస్ పథకం సద్వినియోగం చేసుకోండి



**తెనాలి, మేజర్ న్యూస్ :** రాష్ట్రం ప్రభుత్వం ప్రకటించిన బీపీఎస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమీషనర్ రామా అప్పలనాయుడు పేర్కొన్నారు. పట్టణంలోని 28 వ వార్డులో టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. ఆయా ప్రాంతాల్లో భవన నిర్మాణాలను పరిశీలించారు. వీటిలో అనధికారిక కట్టడాలు, ప్లాన్ కు విరుద్ధంగా నిర్మిస్తున్న వాటిని గుర్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 31 లోగా అనుమతులకు విరుద్ధంగా, ఆక్రమంకట్టడాలను క్రమబద్ధీకరించుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. ఇందుకు ముందుగా రూ. 10 వేలు రుసుం చెల్లించి 2026 మార్చి 11 లోగా దరఖాస్తు చేయాలని కోరారు. వివరాల కోసం మున్సిపల్ కార్యాలయంలోని టౌన్ ప్లానింగ్ విభాగాన్ని సంప్రదించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఏసీపీ వాణి, టీపీవో సాంబశివరావు, సచివాలయ ప్లానింగ్ సెక్రటరీలు, చైన్ మెన్ వెంకట్రావులు ఉన్నారు.

## పంటలను ఎలుకల బారి నుండి కాపాడుకోవాలి

### - ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ



**వినుకొండ మెజార్ న్యూస్ :** రైతులందరూ భాగస్వాములై పంటలను ఎలుకల బారి నుండి కాపాడుకోవాలని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు కోరారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శావల్యాపురం మండలం బొందిలపాలెం గ్రామంలో గురువారం నిర్వహించిన సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమానికి చీఫ్ విప్ జీవీ ముఖ్య అతిథిగా పాల్గొని రైతులకు ఎలుకల నిర్మూలన మందులను అందజేశారు. అధికారుల సూచనలను రైతులు సూచ పాటిస్తూ ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## ఉత్తీర్ణత సాధించేందుకు తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరం

### - హెచ్ఎం ఎస్.శోభాదేవి



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** 10వ తరగతి పరీక్ష ఫలితాల లోనూటికి నూరు శాతం సాధించేందుకు విద్యార్థునులు తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరమని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్. శోభా దేవి అన్నారు.. పదో తరగతి పరీక్షలకు విద్యార్థు నుల తల్లిదండ్రులతో గురువారం అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు వ్యక్తిగత శ్రద్ధ తీసుకుని సకాలంలో పాఠశాలకు తమ విద్యార్థులను పంపించాలని కోరారు. విద్యార్థు నులు కష్టపడి, ఇష్టపడి, చదువు పైనే గురి పెట్టి విద్యను బోధించే గురువులకు, జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, సరస్వతి నిలయాలకు పేరు తేవాలని అన్నారు. గతం కంటే మిన్నగా పదవ తరగతి పరీక్షల్లో మండల స్థాయిలోనే కాక జిల్లా స్థాయిలో దుగ్గిరాల పాఠశాలకు గుర్తింపును తేవాలని, అదే స్థాయిలో మరిన్ని ఐఐటి సీట్లు సాధించే దిశగా విద్యార్థు నులు పట్టుదలతో చదువును కొనసాగించాలని. విద్యార్థు నులకు



హెచ్ఎం ఎస్.శోభాదేవి హితబోధ చేశారు. పాఠ్యాంశాలలో ఏమైనా అనుమానాలు ఉన్నట్లయితే, నేరుగా పాఠశాలలో తమ ఉపాధ్యాయులతో చర్చించి సమస్యను పరిష్కరించుకుంటూ జరగబోయే పరీక్షలు కోసం పూర్తిస్థాయిలో సన్నద్ధమై ఇప్పటి నుండే ప్రణాళిక బద్ధంగా ముందుకు. పోయే విధంగా తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రోత్సహించాలని కోరారు. ఈ అవగాహన లో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థును, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎన్జీవోస్ ఎన్నికల్లో అధ్యక్షుడుగా వెంకట్రావు ఏకగ్రీవం




**పెదకూరపాడు మేజర్ న్యూస్** ఆంధ్రప్రదేశ్ ఎన్జీజివోస్ అసోసియేషన్ పెదకూరపాడు తాలూకా యూనిట్ ఎన్నికలు గురువారం సజావుగా జరిగాయి. ఈ ఎన్నికల్లో పి వెంకట్రావు అధ్యక్షుడిగా, కె శ్రీనివాసరావు కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులు ఇవి అప్పారావు,అంబేద్కర్ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ ఎన్నికల్లో తాలూకా పరిధిలోని ప్రభుత్వ ఉద్యోగులు,సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు. అధ్యక్షుడు వెంకట్రావు మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమం, సమస్యల పరిష్కారం దిశగా ఎన్జీజివోస్ యూనిట్ మరింత చురుకుగా పనిచేస్తుందని అన్నారు. కార్యదర్శి కె. శ్రీనివాసరావు మాట్లాడుతూ సభ్యులందరి సహకారంతో సంఘాన్ని బలోపేతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్జీజివోస్ అసోసియేషన్ సీనియర్ నాయకులు ఘంటసాల శ్రీనివాసరావు,శ్యాంసుందర్ శ్రీనివాసరావు,నాగూర్ షరీఫ్,రామకృష్ణ,నాగేశ్వరరావు,మణిరావు మరియు విజయకుమార్, ఆర్ నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు,స్థానిక సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్ : వినతులు స్వీకరించనున్న ప్రభుత్వ చీఫ్ విప్ జివి

**వినుకొండ మేజర్ న్యూస్ :** వినుకొండ పట్టణం కొత్తపేట నందు ప్రభుత్వ చీఫ్ విప్ జివి ఆంజనేయులు రేపు శుక్రవారం ఉదయం 09:00 నుండి 12:00 గంటల వరకు తమ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజల నుండి వినతులను నేరుగా స్వీకరిస్తారు. ప్రజలు తమ సమస్యలను, విజ్ఞప్తులను ప్రభుత్వ చీఫ్ విప్ నేరుగా తెలియజేయడానికి ఇది ఒక మంచి అవకాశం. నియోజకవర్గ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుచున్నాము.

## ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ అధ్యక్షులుగా శ్రీనివాసరావు



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ పెదకూరపాడు శాఖ అధ్యక్షులుగా మునగోటి శ్రీనివాసరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రమైన పెదకూరపాడులోని పంచాయతీరాజ్ అతిథి గృహములో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ పెదకూరపాడు శాఖ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ ని ఏపీయూడబ్ల్యూజే శాఖ జిల్లా సంయుక్త కార్యదర్శి దాసరి విజయ్ బెన్ని బాబు సమక్షంలో గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. అధ్యక్షులుగా మునగోటి శ్రీనివాసరావు (విశాలాంధ్ర), ఉపాధ్యక్షులుగా భూపతి హనుమయ్య (ఈనాడు), కార్యదర్శిగా వెలితోటి అనిల్ కుమార్ (ఆంధ్రపత్రిక), సంయుక్త కార్యదర్శిగా పరగటి రాజు (వార్త), కోశాధికారిగా పరుచూరి పూర్ణచంద్రరావు (ఆంధ్రప్రభ) లను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో గోగులపాటి దాసు(సాక్షి), దర్శి శేషారావు (ప్రజాశక్తి), చెన్నంశెట్టి బాజీ (నేటి దినపత్రిక సూర్య) తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ అధ్యక్షులుగా ఎన్నికైన మునగోటి శ్రీనివాసరావు మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా

### - మాజీ ఎమ్మెల్యే బొల్లా




**వినుకొండ మేజర్ న్యూస్ :** ప్రజా ఉద్యమ ర్యాలీని ఘనవిజయవంతం చేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు.

## శ్రీ కాకతీయ విద్యాసంస్థల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం




**పెద్దకూరపాడు మేజర్ న్యూస్ :** శ్రీ కాకతీయ జూనియర్ మరియు డిగ్రీ కళాశాలల జాతీయ విద్యార్థి సేవా విభాగం ( ఎన్ఎస్ఎస్) విద్యార్థులు నాల్గవ రోజు కార్యక్రమంలో భాగంగా లగడపాడు, కన్నెగండ్ల గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాల లు, అంగన్వాడీ కేంద్రాలు, సచివాలయాలు, ఆరోగ్య కేంద్రాల్లో మరియు రహదారులకు ఇరువైపులా విద్యార్థినీ విద్యార్థులు మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్ దీవి లలిత బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఇ.అశోక్ బాబు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అనేది ఒక సామాజిక బాధ్యతగా భావించాలని ప్రతి ఇంటికి ఒక చెట్టు పెంచాలని, పెరటిలో, ప్రార్థనా మందిరాలు, గొడ్ల చావిడి, పార్కులు, రచ్చ బండ,స్మశానాలు వంటి ప్రదేశాల్లో విరివిగా మొక్కలు నాటి పెంచడం వల్ల **"వృక్షో రక్షితి రక్షితః"** అన్నట్లు పర్యావరణాన్ని పరిరక్షించడమే కాక మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని భవిష్యత్తు తరాలకు మనం అందించే అత్యంత విలువైన సంపద అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ విద్యార్థి సేవా విభాగం ఆఫీసర్స్ శ్రీ షేక్ కరీం,ఎం వందనం బాబు తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు,ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

# చిన్నప్పటినుండే పెద్ద లక్ష్యాల కోసం కృషి చేయాలి

## - ఎస్సీ వసతి గృహాన్ని సందర్శించిన కలెక్టర్





**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా జిల్లా కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఉన్న ఎస్సీ బాలికల వసతి గృహాన్ని గురువారం సందర్శించారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని తనిఖీ చేశారు. స్వయంగా తిని రుచిని, నాణ్యతను పరిశీలించా రు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థినిలతో మాట్లా డారు. మంచి ఆశయంతో లక్ష సాధన దిశగా విద్యార్థులు గోల్ ను నిర్ణయించుకోవాలని సూచి ంచారు. చిన్నప్పటినుండే పెద్ద లక్ష్యాల కోసం కృషి చేయాలని అందుకు తగిన విజువలైజేషన్ చేసుకోవాలని అన్నారు. విద్యార్థి దశ కీలకమైనదని



ఇటువంటి సమయంలో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. చదువుపై దృష్టి పెట్టడం వలన ఉన్నత స్థానాలకు చేరవచ్చని, సమాజంలో మంచి హోదా కలిగి ఉండడంతో పాటు సమాజ హితానికి పాటుపడే అవకాశం కలుగుతుందని ఉద్బోధించారు. తల్లిదండ్రులు కష్టపడి చదివి స్తున్నారని వారి ఆశయాలను సాధించాలని అ ప్పుడే వారిలో ఆనందం కలుగుతుందని పే ర్కొన్నారు. ఆహార పదార్థాల నాణ్యతను అడిగి తెలుసుకున్నా రు. ఈ కార్యక్ర మంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి యు.చెన్న య్య తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 17న ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## - ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మున్నంగి నాగరాజు మాదిగ



**మంగళగిరి, మేజర్ న్యూస్:** సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్ గవాయి గారి పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మున్నంగి నాగరాజు మాదిగ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నవంబర్ 17 న ఛలో ఢిల్లీ కార్యక్రమానికి పిలుపునిచ్చినట్లు తెలిపారు. బుధవారం ఎంఆర్పీఎస్ నేతలు మంగళగిరిలోని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద చలో ఢిల్లీ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మున్నంగి నాగరాజు మాదిగ మాట్లాడుతూ సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి గారు దళితుడు కావడం వల్లే దాడి జరిగిందని పేర్కొన్నారు. ఇది కేవలం చీఫ్ జస్టిస్ పై దాడి మాత్రమే కాదని, దేశ న్యాయవ్యవస్థ మీద, ప్రజాస్వామిక స్ఫూర్తి మీద అన్నిటి కన్నా ప్రధానంగా రాజ్యాంగ మీద జరిగిన దాడిగా ఆయన అభివర్ణించా రు. రాజ్యాంగం వల్లనే ఈ దేశంలోని దళిత వర్గాలు స్వేచ్ఛ స్వాతంత్రం గౌరవం గుర్తింపును సంపాదించుకున్నాయని పేర్కొన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాం గం వల్లనే మనుషులుగా గుర్తించబడ్డాం అని తెలిపారు. రాజ్యాంగం వల్లనే గవాయి గారు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి కాబడ్డారు. అది జీర్ణించు కోలేకనే ఈ దాడికి పాల్పడ్డారని తెలిపారు. అందువల్ల ఈ దాడిని సీరియస్ గా తీసుకొని నిందితుల మీద కఠినమైన శిక్షలు విధించాలని డిమాండ్ చేస్తున్నామ న్నారు. తక్షణమే ఢిల్లీ పోలీసులు స్పందించి చట్టపరంగా కేసులు నమోదు చేసి నిందితులను శిక్షించాలని కోరారు. నిందితుడు బూటు విసిరి వేయడాన్ని తేలిక గా తీసు కోవద్దని, బూటు కాకుండా అతని చేతిలో మరేదైనా మారనాయు ధం ఉంటే ఈ దాడి పరిస్థితి ఎంత తీవ్రంగా ఉండేదో అర్థం చేసుకోవచ్చు న్నారు. పత్రికల్లో వచ్చిన వార్తలను అలాగే ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రసారమైన కథనాలు చూసి సుమోటోగా న్యాయ స్థానాలు, పోలీసు వ్యవస్థ కేసులు నమోదు చేస్తున్నాయని గుర్తు చేశారు. అయితే దేశ ప్రజలందరూ ఖండిస్తున్న చీఫ్ జస్టిస్ పై దాడి ఘటనలో కేసు నమోదు చేయడంలో నిర్లక్ష్యం చేయవద్దు అని పేర్కొన్నారు. గవాయి గారు ఖర్జూరహో విష్ణుమూర్తి విగ్రహ విషయంలో చేసిన వ్యాఖ్యల మీద వివరణ ఇచ్చినప్పటికీ కూడా కావాలనే దాడి చేయడం జరిగిందన్నారు. ఇవే వాక్యాలు ఏ ఉన్నత వర్గాలకు చెందిన వ్యక్తి చేసి ఉన్నట్లయితే ఈ దాడి జరిగి ఉండేది కాదన్నారు. గతం లోనూ బాబ్రీ మసీదు కేసులోనూ రాముడు జన్మస్థలం మీద ఉన్నత వర్గాల చెందిన న్యాయమూర్తులు తీవ్ర వ్యాఖ్యలు చేసిన సందర్భాలు ఉన్నాయి అయినప్పటికీ కూడా వారి విషయంలో ఎవరు కనీసం విమర్శకూడ చేయ లేదన్నారు. చీఫ్ జస్టిస్ గవాయిపై దాడిని నిరసిస్తూ జాతీయస్థాయిలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 17 న ఛలో ఢిల్లీ కి పిలుపునిచిన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి గుంటూరు జిల్లా ల నుండి ఢిల్లీకి వేలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కలకోటి నాగేశ్వరావు మాదిగ, ఎంఆర్పీఎస్ గుంటూరు జిల్లా అధికార ప్రతినిధి చందోలు విక్టర్ పాలు మాదిగ, ఎంఎస్పీ సీనియర్ నాయకులు దుగ్గిరాల మండలం నతానీలు మాదిగ, సీనియర్ నాయకులు తాడేపల్లి అద్దేపల్లి నాగేశ్వరావు మాదిగ, ఎంఎస్పీ మంగళగిరి టౌన్ అధ్యక్షులు పాతకోటి భాస్కర్ మాదిగ ఎంఆర్పీఎస్ గుంటూరు జిల్లా మహిళా అధికార ప్రతినిధి శ్యామల మాదిగ, సీనియర్ మహిళా నాయకురాలు గుండు మెడ నాగేంద్రం మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# కుక్కలకు ఏ బి సి సెంటర్

## - కమిషనర్ పోలీస్ శ్రీనివాసులు



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** సుప్రీం కోర్ట్ ఆదేశాల మేరకు గుంటూరు నగరంలో వీధి కుక్కలను ప్రజలకు ఇబ్బందులు కల్గకుండా వాటికి శాస్త్రీయ పద్ధతిలో కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు(ఏబిసి) చేయడానికి తగిన ఏబిసి సెంటర్ ని పొన్నూరు రోడ్ లో వేగంగా నిర్మాణం చేస్తున్నామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. గురువారం నగరపాలక సంస్థ కమిషనర్ చాంబర్ లో కమిషనర్ అధ్యక్షతన ఏబిసి కమిటి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సుప్రీం కోర్ట్ ఇటీవల మేనేజ్మెంట్ ఆఫ్ స్ట్రే యానిమల్స్ పై నిర్దేశిత మార్గాదర్శకలు జారీ చేసిందన్నారు. సదరు మార్గదర్శకాల మేరకు గుంటూరు నగరంలో కూడా వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లను చేపట్టడం ద్వారా వాటి సంతతిని తగ్గించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే ప్రతి రోజు వీధి కుక్కల సమస్యలపై పలు ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. పొన్నూరు రోడ్ లో ఏబిసి సెంటర్ నిర్మాణ పనులు కూడా త్వరితగతిన పూర్తి చేయడానికి ఇంజినీరింగ్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీచేశామన్నారు. జిఎంసికి ప్రత్యేకంగా వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ ని కేటాయించాలని పశుసంవర్ధక శాఖకు లేఖ రాస్తున్నామన్నారు. జంతు ప్రేమికులు కూడా వీధి కుక్కల సమస్యల పరిష్కారానికి జిఎంసి చేపట్టే చర్యలకు సహకరించి ప్రజల సమస్యలు తీర్చడంలో భాగస్వాములు కావాలని కోరారు. సమావేశంలో పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ సత్యనారాయణ, ఏడి చక్రవర్తి, విఏఎస్ ఈశ్వరరెడ్డి, జిఎంసి సిఎంఓహెచ్ డాక్టర్ పి.శాంతి కళ, ఎంహెచ్ఓ డాక్టర్ లక్ష్మీనారాయణ, కమిటి సభ్యులు ప్రదీప్ జైన్, ప్రజారోగ్య విభాగ సూపరిండెంట్ పోలేశ్వరరావు పాల్గొన్నారు

# జడ్పీహెచ్ఎస్ లో మూత్రపిండాలపై అవగాహన సదస్సు




**దుగ్గిరాల మేజర్ న్యూస్:** దుగ్గిరాల గ్రామం లోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో గురువారం మూత్రపిండాలపై అవగాహన సదస్సును నిర్వహించా రు. ప్రపంచ మూత్ర పిండాల దినోత్సవం ను పురస్కరించుకొని పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా. డాక్టర్ ఆలపాటి సందీప్ పాల్గొని మాట్లాడుతూ మానవ శరీరంలో రక్తాన్ని శుభ్రపరిచే ముఖ్యమైన అవయంగా మూత్రపిండాల్ని పేర్కొన్నారు. సదస్సుకు పాఠశాల ప్రధానోపాధ్యా యులు ఎస్.శోభా దేవి అధ్యక్షత వహించగా డాక్టర్ ఇందిర, రోటరీ అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణచంద్, రోటరీ క్లబ్ అధ్యక్షులు వెంకటేశ్వరరావు పాల్గొనగా సందీప్ మాట్లాడుతూ. రక్తాన్ని శుభ్రం శుద్ధి చేసి, యూరియా యూరిక్ యాసిడ్ లాంటి వ్యర్థాలను, అదనపు నీటిని మూత్రం ద్వారా బయటకు పంపించడం జరుగుతుందన్నారు. రక్తపోటుని నియంత్రించడం, ఎర్ర రక్త కణాలు ఉత్పత్తికి సహాయపడతాయని, హార్మోన్లను విడుదల చేసేందుకు మూత్రపిండాలు ఉపయోగపడతాయని అన్నారు, మూత్రపిండాలు ఒక్కరోజులో దాదాపు 200 లీటర్ల రక్తాన్ని వడపోస్తాయని తెలిపారు. అధిక రక్తపోటు, మధుమేహం వంటివి మూత్రపిండాల పనితీరును దెబ్బతీసేందుకు కారణమవుతాయని. సందీప్ పేర్కొన్నారు. విద్యార్థు నులకు మెడిటేషన్ పై డాక్టర్. ఇందిం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రోటరీ సభ్యులు కే. రాజేంద్రప్రసాద్, విద్యాసాగర్, వ్యాయామ ఉపాధ్యాయులు బి.వెంకటేశ్వర రావు, ఆంథోనమ్మ, తదితరులు పాల్గొన్నారు.




# రోడ్డు ప్రమాదం లో యువకుడి మృతి

## - రోడ్డు దాటుతుండగా ద్విచక్ర వాహనాన్ని ఢీ కొన్న కారు



విజయ్ కుమార్ రెడ్డి

**దాచేపల్లి, మేజర్ న్యూస్ :** ద్విచక్ర వాహనం పై రోడ్డు దాటుతుండగా వేగం గా వచ్చిన కారు ఢీ కొట్టడంతో యువకుడు అక్కడిక్కడే మృతి చెందిన సంఘటన దాచేపల్లి పట్టణంలోని నడికుడి జంక్షన్ వద్ద అద్దంకి -నార్కెట్ పల్లి రాష్ట్ర రహదారి పై బుధవారం రాత్రి జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం దాచేపల్లి పట్టణానికి చెందిన తాటిపర్తి విజయ్ కుమార్ రెడ్డి (25) రాత్రి 11 గంటల సమయంలో దాచేపల్లి పట్టణంలోని నడికుడి జంక్షన్ వద్ద ద్విచక్ర వాహనం పై రోడ్డు దాటుతుండగా గుంటూరు వైపు నుండి మిర్యాలగూడ వైపు వెళుతున్న కారు వేగంగా వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. దీంతో ద్విచక్ర వాహనం నడుపుతున్న విజయ్ కుమార్ రెడ్డి కి బలమైన దెబ్బలు తగలడంతో సంఘటన స్థలంలో మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాద వివరాలు తెలుసుకొని సంఘటన పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహన్ని పోస్టు మార్టం నిమిత్తం గురజాల ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. చేతికి అందివచ్చిన కొడుకు అకాల మరణం చెందటం తో తల్లి దండ్రులు, బంధువులు సంఘటన స్థలం వద్ద బోరున విలపించారు.


విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఉన్న నియోజకవర్గాల ఇన్చార్జ్ (ఆర్సీ) గా పనిచేసేందుకు విలేకరులు కావలెను. వాటిలో నరసరావుపేట, వినుకొండ, పొన్నూరు, తెనాలి, తాడికొండ, మంగళగిరి చిలకలూరిపేట, పెద్దకూరపాడు మండలాల నుంచి దాచేపల్లి, నరసరావుపేట టౌన్, నరసరావుపేట రూరల్, రొంపిచర్ల మండలాలకు విలేకరులు కావలెను. సంప్రదించేందుకు

ఎన్.లక్ష్మినారాయణ

(రీజనల్ మేనేజర్), ఫోన్ నెం 63011 07116


ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం. 63011 07116

## పరిశ్రమల అభివృద్ధి బోర్డు ఈపూరు



**వినుకొండ మేజర్ న్యూస్ :** డైరెక్టర్‌గా ఇటీవల నియమితులైన ఈపూరు మండలం ముప్పాళ్ళ గ్రామానికి చెందిన రాపర్ల జగ్గారావు జీడీసీసీ బ్యాంకు చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు టీడీపీ కార్యాలయం గ్రీవెన్స్ కార్యక్రమం

**తెనాలి, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారానికి స్థానిక టీడీపీ కార్యాలయంలో శుక్రవారం గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ గ్రీవెన్స్ లో పాల్గొని ప్రజా సమస్యలను స్వీకరించనున్నారు. మధ్యాహ్నం మూడు గంటల నుండి గ్రీవెన్స్ ప్రారంభం కానుంది. నియోజకవర్గంలోని ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లవచ్చు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని టీడీపీ నాయకులు కోరారు.

# మీడియా పేరుతో బ్లాక్ మెయిల్ చేసిన వ్యక్తులు అరెస్ట్

### - వివరాలు వెల్లడించిన ఎస్పీ



**గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్ :** ఈ నెల 4 వ తేదీన కన్నెగంటి అరుణ్ బాబు 112కు డైల్ చేసి, కృష్ణానగర్ 2వ లైన్‌లో తన ఇంటి ముందు పార్క్ చేయబడిన తన కారు స్విఫ్ట్ డిజైర్, తెలుపు రంగు వెనుక అద్దాన్ని కొంతమంది వ్యక్తులు పగలగొట్టారని ఫిర్యాదు చేశాడు. వెంటనే, పట్టాభిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి గస్తీలో ఉన్న హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు కి పీసిఆర్ నుండి సమాచారం వచ్చినది. 11.42 గంటలకు కన్నెగంటి అరుణ్ మొబైల్ నంబర్ 8341844778 కు కాల్ చేశారు. అరుణ్ కారు సాయి తేజ అపార్ట్‌మెంట్, పార్క్ రోడ్, కృష్ణానగర్ వద్ద పార్క్ చేయబడిందని చెప్పాడు. స్థలానికి చేరుకుని చూసేసరికి, స్విఫ్ట్ డిజైర్ తెలుపు కారు వెనుక అద్దం పగలగొట్టబడి ఉన్నట్టు హెడ్ కానిస్టేబుల్ గమనించారు. అయితే, అరుణ్ అక్కడ లేకపోవటంతో, అపార్ట్‌మెంట్ లేడీ వాచ్‌మెన్ మంగమ్మ ని సంఘటన గురించి విచారించారు. ఆమె ముగ్గురు వ్యక్తులు టోపీలు, ముఖ మాస్కులు పెట్టుకొని అరుణ్ బాబు గురించి అడిగి, పెంట్ హౌస్‌లోని అతని నివాసానికి వెళ్లి, మరలా కిందకు వచ్చి పార్క్ చేసిన కారు వెనుక అద్దాన్ని పగలగొట్టి పారిపోయారని చెప్పింది. హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు ఇచ్చిన రిపోర్ట్ ఆధారంగా పట్టాభిపురం ఎస్ఐ రాజ్ కుమార్ కేసు నమోదు చేశారు. గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మూడు బృందాల సిబ్బందిని ఏర్పాటు చేసినారు. వెస్ట్ సబ్–డివిజన్ డి.ఎస్.పి కె అరవింద్ పర్యవేక్షణలో పట్టాభిపురం ఎస్సై రాజ్ కుమార్ దర్యాప్తు చేపట్టారు. టెక్నికల్ టీమ్ సహాయంతో సీసీ ఫుటేజీలు, టవర్ డంప్స్, ఇతర సమాచారాన్ని సేకరించారు. ముద్దాయిలను అన్ని కోణాల నుండి పరిశోధించి, వారి కదలికలను గమనించి, నిఘా పెట్టి, త్వరగా పట్టుకున్నారు. పై కేసులో ముద్దాయిలు ఇచ్చిన స్టేట్‌మెంట్లు మరియు దర్యాప్తులో వచ్చిన సమాచారం ప్రకారం, బీ ఆర్ కే న్యూస్ ఛానల్‌లో విలేకరిగా పని చేసే కన్నెగంటి అరుణ్ బాబు పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో పని చేసే సీఐ మాతంగి శ్రీనివాసరావును డబ్బులు ఇవ్వమని డిమాండ్ చేశాడు. సిఐ నిరాకరించడంతో, కక్షతో తప్పుడు కేసులో ఇరికించాలనే ఉద్దేశ్యంతో ప్రణాళిక రచించాడు. ప్రణాళిక ప్రకారం, 04.11.2025 మధ్యాహ్నం సుమారు 1:00 గంటలకు స్వర్ణభారతి నగర్ నివాసి బడె జగదీశ్‌కు కాల్ చేసి, సీఐను కేసులో ఇరికించమని చెప్పాడు. దానికి గాను, జగదీశ్ మరియు సంపత్‌లకు తన తెలుపు స్విఫ్ట్ డిజైర్ కారు నంబర్ AP 37 CF 4419 వెనుక అద్దాన్ని పగలగొట్టి, మాతంగి శ్రీనివాసరావు చేసినట్లుగా సృష్టించమని చెప్పాడు. సంపత్ కుమార్ కూడా "మేము పని చేసి పెడతాం, ఏదైనా వస్తే అరుణ్ బాబు చూసుకుంటాడు" అని చెప్పాడు. వారు "సరే" అని అంగీకరించారు. తర్వాత, సంపత్ "కాలేజీలో పని ఉంది, కావూరి అశోక్‌ను పంపిస్తాను" అన్నాడు. సుమారు 7:20 గంటలకు జగదీశ్ తన ఇంటి దగ్గర అశోక్‌తో కలిసి, ఫ్యాషన్ ప్లస్ బైక్‌పై సంపత్ పని చేసే కాలేజీకి వెళ్లారు. సంపత్ "ఇంకా సమయం పడుతుంది" అని చెప్పగా, జగదీశ్ సంపత్ యాక్సిస్ స్కూటీ తీసుకొని జేకేసీ రోడ్‌లోని జీకే సెలూన్ పాయింట్‌కు వెళ్లాడు. అక్కడ కన్నెగంటి అరుణ్ బాబు జగదీశ్‌కు కాల్ చేసి "ఈ రాత్రి పని పూర్తి చేద్దాం" అన్నాడు. తర్వాత, జగదీశ్ తన తమ్ముడు అరుణ్‌కు కాల్ చేసి కాలేజీకి రమ్మని చెప్పి అక్కడికి వెళ్లాడు. అంతలో అశోక్ తన బైక్‌పై బయట వెళ్లి తిరిగి కాలేజీ దగ్గరకు వచ్చాడు. అప్పటికి జగదీశ్ తమ్ముడు అరుణ్ కూడా జీకేసీ కాలేజీకి చేరుకున్నాడు. జగదీశ్ తమ్ముడికి విషయం చెప్పాడు. తమ్ముడి స్నేహితుడు బంకా అరుణ్, ఎలిసెట్టి ఆదర్శ్‌కు కాల్ చేసి గుంటూరుకు రమ్మని చెప్పాడు. తర్వాత, జగదీశ్, బంకా అరుణ్, సంపత్ ముగ్గురు యాక్సిస్ స్కూటీపై సిద్ధార్థ నగర్‌లోని అక్షయ్ టీ స్టాల్‌కు వెళ్లి టీ తాగారు, మరలా కృష్ణానగర్‌కు వెళ్లారు. అక్కడ బంకా అరుణ్ సంపత్ బైక్ తీసుకొని బయటకు వెళ్లాడు. అప్పుడు జగదీశ్ తన అక్క యాక్టివా బైక్ తీసుకొని సంపత్‌ను ఎక్కించుకొని లక్ష్మీపురంలోని శ్రీ పాటిబండ్ల సీతారామయ్య హై స్కూల్ ఎదురుగా ఉన్న బజాజ్ ఎలక్ట్రానిక్స్ ప్రక్క వీధిలోని చాయ్ దర్బార్ టీ స్టాల్‌కు సుమారు 10:00 గంటలకు చేరుకున్నారు. కొద్దిసేపటికి బంకా అరుణ్ జగదీశ్ స్నేహితుడు గోపితో అక్కడికి వచ్చాడు. అదే సమయంలో ఆదర్శ్ జగదీశ్‌కు కాల్ చేసి "లక్ష్మీపురంకు చేరాము, ఎక్కడికి రమ్మంటావు" అని అడిగాడు. జగదీశ్ "చాయ్ దర్బార్ టీ స్టాల్" అని చెప్పాడు. 5 నిమిషాల్లో ఆదర్శ్ మరో ఇద్దరితో స్కూటీపై వచ్చాడు. జగదీశ్ ఆదర్శ్‌తో "కారు వెనుక అద్దం పగలగొట్టాలి" అని చెప్పాడు. సుమారు 10:30 గంటలకు మన్సూర్ ఏ మున్నా జగదీశ్‌కు కాల్ చేసి "కుర్రవాళ్ళు వచ్చారా?" అని అడిగాడు బీ.జగదీశ్ "వచ్చారు" అన్నాడు. అప్పుడు మున్నా ఫోన్‌లో: "కుర్రవాళ్ళను అరుణ్ రూమ్‌కు పంపు. అరుణ్ ఉంటే 'శ్రీను బెదిరిస్తున్నావు ఏమిటి?' అని అడుగు. బయట లాక్ చేసిన ఐరన్ గ్రిల్స్‌ను కాళ్ళతో తన్ను, కిందకు వచ్చి కింద పార్క్ చేసిన అరుణ్ తెలుపు స్విఫ్ట్ డిజైర్ కారు వెనుక అద్దాన్ని పగలగొట్టి వెళ్ళిపో" అని చెప్పాడు. జగదీశ్, మేడ సంపత్, సాయి, ప్రసన్న రెడ్డి, కావూరి అశోక్, గోపి ఈ విషయం చర్చించారు. తర్వాత, సుమారు 11:00 గంటలకు ఆదర్శ్, సాయి, ప్రసన్న మోటార్ సైకిల్‌పై అక్కడి నుండి బయలుదేరి కృష్ణానగర్ పార్క్ రోడ్‌లోని శ్రీ సాయి తేజ అపార్ట్‌మెంట్ కన్నెగంటి అరుణ్ నివాసం కు వెళ్లారు. ముగ్గురం అపార్ట్‌మెంట్ పెంట్ హౌస్‌లోని అరుణ్ రూముకు వెళ్లి గొడవ చేసి, గ్రిల్స్‌ను కాళ్ళతో తన్ని, వెంటనే కిందకు వచ్చి సాయి, ప్రసన్న మోటార్ సైకిల్‌పై కూర్చుని ఉండగా ఆదర్శ్ రాయితో అపార్ట్‌మెంట్ ముందు పార్క్ చేసిన తెలుపు కారు వెనుక అద్దాన్ని పగలగొట్టి పారిపోయారు. ముందుగా అక్కడ చేరిన కావూరి అశోక్ ఇదంతా వీడియోగా రికార్డ్ చేశాడు. ఈ పని చేయడానికి కన్నెగంటి అరుణ్ బాబు సంపత్ ద్వారా జగదీశ్‌కు రూ.5,000 ఇచ్చాడు బీ.జగదీశ్ రూ.3,000 ఉంచుకొని మిగిలిన రూ.2,000ను బంకా అరుణ్ ద్వారా ఆదర్శ్‌కు ఇచ్చాడు. ప్రణాళిక ప్రకారం కన్నెగంటి అరుణ్ బాబు పట్టాభిపురం పోలీస్ స్టేషన్‌లో తప్పుడు సమాచారం ఇచ్చి, పోలీస్ అధికారి మాతంగి శ్రీనివాసరావుకు హాని కలిగించడానికి అతని చట్టపరమైన అధికారాన్ని దెబ్బ తీయాలని ఉద్దేశ్యంతో తప్పుడు ఆరోపణ చేసేలా తప్పుడు సమాచారం ఇచ్చాడు. పై వ్యక్తులలో 1) కన్నెగంటి అరుణ్ బాబు ప్రస్తుతం బీ ఆర్కే న్యూస్ ఛానల్ లో రిపోర్టర్ గా పని చేస్తున్నారు, అతని పై గతం లో ఓల్డ్ గుంటూరు పోలీస్ స్టేషన్ లో ఒక కేసు, వినుకొండ పోలీస్ స్టేషన్ లో రెండు కేసులు, అరండల్ పేట పోలీస్ స్టేషన్ లో రెండు కేసులు, పట్టాభిపురం పోలీస్ స్టేషన్ లో రెండు కేసులు, నరసరాపేట రెండవ పట్టాన పోలీస్ స్టేషన్ లో ఒక కేసు గా నమోదు అయి ఉన్నవి. 2) బడే జగదీశ్ గుంటూరు లోని మిర్చి యార్డు లో లారి డ్రైవర్ గా పని చేస్తున్నాడు. గతం లో ఇతనిపై నల్లపాడు పోలీస్ స్టేషన్ లో కొట్లాట కేసు నమోదు అయినది. 3) మేడా సంపత్ కుమారు, ఇతను JKC కాలేజీలో ఆఫీసు నందు రికార్డు అసిస్టెంట్ గా పని చేస్తున్నాడు, గతం లో నగరంపాలెం మరియు పట్టాభిపురం పోలీస్ స్టేషన్ లలో ఒకొక్క కేసు నమోదు అయి ఉన్నాయి. 4) వెలిసెట్టి ఆదర్శ్ బాబు మరియు సాయి బాబు ఇద్దరు ప్రస్తుతం విజ్ఞాన్ ఇంజనీరింగ్ కాలేజ్ నందు బీటెక్ చదువుతున్నారు. 5) గంగిరెడ్డి ప్రసన్న రెడ్డి హైదరాబాద్ నందు మల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్ నందు బి.టెక్ రెండవ సంవత్సరం చదువుతున్నాడు. సదరు కేసులో ప్రస్తుతం A2) బడే జగదీశ్ A3) మేడా సంపత్ కుమార్, A5) వెలిసెట్టి ఆదర్శ్ బాబు A6) సాయి బాబు, A7) గంగిరెడ్డి ప్రసన్న రెడ్డి లను డి.ఎస్.పి చే అరెస్ట్ చేసి కోర్ట్ వారి ముందు హాజరు పరచటమైనది. పై కేసు దర్యాప్తు జరుగుతుంది, మిగిలిన ముద్దాయిల గురించి గాలిస్తున్నాము, త్వరలోనే పట్టుకొని కోర్ట్ వారి ముందు హాజరు పెడతామని ఎస్పీ తెలిపారు. సమావేశంలో వెస్ట్ డి.ఎస్.పి అరవింద్, సిఐ గంగా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.